



# దేశ ప్రయోజనాలే బిజెపి లక్ష్యం

**రాబోయే కాలంలో దేశ రక్షణకు యువత సిద్ధంగా ఉండాలి**

**రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాజి**

భువనగిరి రూరల్ మార్చి 22 ప్రభాతవార్త
భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి సంసద్ క్రీడోత్స వాలలో భాగంగా బిజెపి రాజ్యసభ సభ్యులు,


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 23, మార్చి 2026 | 16 పేజీలు




**కలెక్టరేట్‌కి కూతవేటు దూరంలో పాఠశాల**

# చెరువు తూము కింద చంటి పిల్లల.. భవిష్యత్

## కాలువ గట్టు ఒక్కటే రాకపోకల మార్గం

**సూర్యాపేట బ్యూరో, (ప్రభాతవార్త):**
అది కలెక్టరేట్ కి వెళ్లే దారి నిత్యం వందల సంఖ్యలో వాహనాల జోరు... జిల్లా అధికారులు అందరూ అక్కడే.. ఆఖరికి ప్రజా ప్రతినిధులు కూడా తిరగాడే చోటు.. చెరువు తూము కింద నుండి వరద వెళ్లే ప్రాంతానికి సమీపంలోనే ఓ బిల్డింగ్ నిర్మాణం జరిపి అందులో వందల సంఖ్యలో చిన్న పిల్లలను చదువు పేరుతో స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే సూర్యాపేట కలెక్టరేట్ కు వెళ్ళే మార్గంలో మూసి కాలువ ఉంది.ఆ కాలువకు అతి సమీపంలోనే ఈ బిల్డింగ్ నిర్మాణం ఉంది. వర్షా కాలంలోనే కాకుండా సాధారణ రోజుల్లో కూడా తూము నుండి నిత్యం నీళ్లు ప్రవహిస్తాయి.ఈ ప్రాంతం చాలా డౌన్ లో ఉండటం తో, బిల్డింగ్ నిర్మాణం కోసం వందల టిప్పర్ల సహాయంతో మట్టి పోసి, నాలుగు అంతస్తుల కట్టడాన్ని నిర్మించారు.ఆ బిల్డింగ్ లోనే స్కూల్ ఏర్పాటు చేయనున్నారు.ఇప్పటికే బిల్డింగ్ లో విద్యార్థులు చదువుకోడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. అనుమతుల కోసం సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఫైల్ కూడా పెట్టినట్లు తెలుస్తుంది. ఈ వేసవిలో అడ్మిషన్ లు తీసుకొని జూన్ నెలలో విద్యార్థులకు క్లాసులు నిర్వహించాలని పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నారు.

2లో..

ఇదంతా బాగానే ఉన్నప్పటికీ, ఆ బిల్డింగు (స్కూల్) దగ్గరికి వెళ్లాలంటే సుమారు రెండు, మూడు కిలో మీటర్లు మూసి కాలువ వెంట వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఆ కాలువ కట్ట కూడా పది పదిహేను ఫీట్ల వెడల్పుతోనే ఉంది. ఎదురుగా స్కూల్ బస్సు వచ్చే సమయంలో ఏదైనా కారు వస్తే సైడ్ ఇవ్వలేని పరిస్థితి అక్కడ ఉంటుంది. దీంతోపాటు నిత్యం మూసి కాలువలో నీరు పారుతూ ఉంటుంది. ఆ కాలువలో నీరు ఎప్పుడు నిండుగా ప్రవహిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగితే బస్సులో ఉన్న పిల్లలు

**వర్షాకాలంలో ముంపు ముప్పు భయం**

**స్కూల్ బస్సులకు సైతం సౌకర్యం లేని రహదారి**

**వందల మంది చిన్నారుల భద్రతపై అనిశ్చితి**

**ఇంటర్ వరకు విస్తరణకు ప్రణాళికలు.?**

**అడ్మిషన్ల కోసం ఇప్పటికే కసరత్తు**




2లో..

# డిప్యూటేషన్ల దుమారం

**మాయమైన డిప్యూటేషన్ లపై బదిలీ అయిన సిబ్బంది ఫైల్స్?**

**వివరాలను సేకరించే పనిలో నిమగ్నమైన ఉన్నతాధికారులు**

**నేడో, రేపో రంగంలోకి దిగనున్న వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు**

**ఒకే వైద్యాధికారికి పలుమార్లు డిప్యూటేషన్ల బదిలీలు**

**సిఫారసు లేఖలతో బదిలీ అయిన సిబ్బంది గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు**

**బదిలీలపై నిషేధం ఉన్నా.. అడ్మినిస్ట్రేటివ్ పేరుతో ఆగని డిప్యూటేషన్ల పర్వం**

## అక్రమ డిప్యూటేషన్ బాగోతాలపై ఆరా తీస్తున్న కలెక్టర్

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :
జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అక్రమ డిప్యూటేషన్ల దందా వెలుగులోకి వస్తుండటంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సమగ్రమైన విచారణకు ఆదేశించినట్లు విశ్వసనీయంగా తెలిసింది .ఇప్పటికే విస్తృత స్థాయిలో దర్యాప్తు ప్రారంభమైన నేపథ్యంలో శాఖలో ఉన్న సిబ్బంది గుండెల్లో గుబులు మొదలైంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు అన్ని స్థాయిల్లో జరిగిన డిప్యూటేషన్లను ఒక్కొక్కటిగా విచారణకు తీసుకుంటున్నారు.గత రెండు నుంచి మూడు సంవత్సరాల కాలంలో జరిగిన బదిలీలు, డిప్యూటేషన్లపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు

# యాదగిరిగుట్టలో అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ



2వ పేజీలో..



యాదగిరిగుట్ట మార్చి 14 ప్రభాతవార్త
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శనివారం రంజాన్, ఆది వారం రెండు రోజులు వరుస సెలవులు రావడంతో అనూహ్యంగా భక్తుల రద్ది పెరిగింది. దీంతో ఆలయ పరిసరాలు క్యూలైన్లు, గర్భాలయం, శీఘ్రదర్శనం విష్ణు

# హామీల అమలులో కాంగ్రెస్ ముందంజ

**ఏప్రిల్‌లో కార్పొరేషన్ పదవుల భర్తీ**

**పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:
ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో నిలిచిందని



2వ పేజీలో..

## చెరువు తూము కింద చంటి పిల్లల భవిష్యత్..

### మొదటి పేజీ తరువాయి..

నీటి ప్రవాహంలో కొట్టుకుపోయే ప్రమాదం లేకపోలేదు. వర్షాకాలంలో తూము కింద నుండి పెద్ద మొత్తంలో వరద వచ్చి స్కూల్ ను చుట్టుముట్టే ప్రమాదం లేకపోలేదు. ప్రస్తుతం ఆ బిల్డింగ్ లో నర్సరీ నుండి పది తరగతి, ఆ పై ఇంటర్ కూడా ఇక్కడే మరొక బిల్డింగ్ నిర్మాణం కొరకు ప్లాన్ చేస్తున్నారు.అలాగే వందల సంఖ్యలో పిల్లలు ఈ స్కూల్ లో చేర్పించి తల్లి తండ్రులు ప్రశాంతంగా ఉండగలరా అన్నది మిలియన్ డాలర్ ల ప్రశ్న.. ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది అనుకుని పిల్లల భవిషత్ ను రిస్క్ లో పెట్టడం పై ఈ పాఠశాలలో చేర్పించబోయే విద్యార్థుల తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది. ఇవన్నీ ఉన్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు ఏ విధంగా వారికి అనుమతులు ఇస్తారో వేచి చూడాల్సిందే.!

**ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి కళారాణిని చరవాణి ద్వారా వివరణ కోరగా..**

హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వారు ప్రైవేట్ పాఠశాల అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకున్నారు. మేము స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించాను. ఆ పాఠశాలకు వెళ్లే రహదారి పూర్తిగా కాలువ కట్టపై ఉంది. పాఠశాల ఏర్పాటుకు విశాలమైన గ్రౌండ్ ఉండాలి అది కూడా అక్కడ సరైనంత లేదు. ఆ పాఠశాల చుట్టూ కూడా పంట పొలాలు ఉన్నాయి.అవి కోసిన తర్వాత గ్రౌండ్ విస్తరిస్తామని నిర్వాహకులు తెలిపినట్లు పేర్కొన్నారు. ఇవే కాక ఇంకా కొన్ని విషయాల పైన పూర్తి రిపోర్టు తయారు చేసి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపించామన్నారు. ఆ పాఠశాలకు అనుమతుల విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి నిర్ణయం ఉంటుందన్నారు.

## డిప్యూటేషన్ల దుమారం

### మొదటి పేజీ తరువాయి..

సిబ్బంది పోస్టింగ్‌లు, హాజరు రికార్డులు, వేతనాల చెల్లింపులు, అధికారిక ఉత్తర్వులను సమగ్రంగా పరిశీలిస్తున్నారు. ఒకే వ్యక్తికి పలుమార్లు డిప్యూటేషన్లు ఇవ్వడం, ముఖ్య కేంద్రాల్లో కొంతమంది సిబ్బంది స్థిరపడిపోవడం, గ్రామీణ ప్రాంతాలకు కేటాయించిన వారు పట్టణాల్లోనే కొనసాగడం వంటి అంశాలు పెద్ద ఎత్తున బయటపడుతున్నాయి.మరికొన్ని చోట్ల అధికారిక ఆర్డర్లు లేకుండానే డిప్యూటేషన్‌పై విధుల్లో చేరిన ఘటనలు, కాగితాలపైనే డిప్యూటేషన్లు చూపించి వాస్తవంగా వేరే చోట పనిచేసిన కేసులు కూడా వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. డిప్యూటేషన్ ఫైళ్లలో లోపాలు, మిస్సింగ్ రికార్డులు, సంతకాల అసమానతలు అధికారుల అనుమానాలను మరింత పెంచుతున్నాయి.సిఫారసు లేఖలు, మధ్యవర్తుల పాత్రపై కూడా విచారణ సాగుతుండగా, ఇప్పటికే కొంతమంది సిబ్బంది రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం పరిస్థితిని మరింత వేడెక్కించింది. దీంతో రాష్ట్ర స్థాయి ప్రత్యేక బృందం జిల్లాకు చేరుకుని లోతైన విచారణ చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.బదిలీలపై నిషేధం ఉన్నప్పటికీ అడ్మినిస్ట్రేటివ్' పేరిట కొనసాగిన డిప్యూటేషన్లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టమైన సంకేతాలు వెలువడుతున్నాయి. పెద్ద ఎత్తున సస్పెన్షన్లు, డిప్యూటేషన్ల రద్దు, తిరిగి అసలు స్థానాలకు హాజరు కావాలనే ఆదేశాలు జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలతో శాఖలోని సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎప్పుడెప్పుడు చర్యలు వస్తాయో అన్న భయంతో కొందరు తమ రికార్డులను సవరించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అక్రమ డిప్యూటేషన్ల వ్యవహారం భారీ పరిపాలనా సంచలనంగా మారి, మరింత పెద్ద ఎత్తున బహిర్గతం కానున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా మోత్కూరు పాత తాలూకా స్థాయి పరిధిలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యాధికారిని ఇప్పటికి రెండు పర్యాయాలు డిప్యూటేషన్ పేరుతో బదిలీలు చేసిన సంఘటన వైద్య ఆరోగ్యశాఖలోనే తీవ్ర చర్చకు దారితీస్తుంది.వైద్యఆరోగ్య శాఖనే కుదిపేస్తున్న డిప్యుటేషన్ల పర్వం...అసలు సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖను అక్రమ డిప్రెషన్లపర్వం తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారి తీసినట్లు కనిపిస్తుంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో సుమారుగా 568 సిబ్బంది విధులు నిర్వర్తించేలా ప్రభుత్వ అనుమతిస్తే ప్రస్తుతం కేవలం 300 మంది సిబ్బందితోనే ప్రజలకు సేవలు అందుతున్నాయి. మిగిలిన సిబ్బంది లేకపోవడంతో అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీ కుర్చీలో దర్శనమిస్తున్నాయి. ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేళ్ళళ్ళ మీద లెక్క చెప్పే సిబ్బందితోనే రోగులకు వైద్యం కొనసాగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 120 మంది సిబ్బంది డెప్యూటేషన్లపై వేరువేరు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నట్లు ఇటీవల బదిలీపై వెళ్లిన జిల్లా పాలన అధికారికి లిఖితపూర్వకంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నివేదిక అందజేశారు. కలెక్టర్ కు అందజేసిన నివేదికలో కేవలం 13 మంది సిబ్బంది బదిలీలు మాత్రమే జిల్లా పాలన అధికారి అడ్మినిస్ట్రేటివ్ పేరుతో బదిలీలు జరిగినట్లు స్పష్టం చేసినట్లు తెలిసింది. మిగిలిన 100 పైచిలుకు బదిలీలు జిల్లా వైద్య శాఖ అధికారుల అనుమతులతోనే నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలుగా డెప్యూటేషన్లు చేసినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విషయం ఇటీవల బదిలీపై వచ్చిన నూతన పాలనాధికారికి చేరడంతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా జిల్లాకే మారుమూల ప్రాంతమైన గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం కేవలం నలుగురు సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఈ పిహెచ్సి నుంచి మరో ఇద్దరు ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్ పై వెళ్లినట్లు సమాచారం. తంగడపల్లి పిహెచ్సిలో 8 మంది సిబ్బంది ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్ పై బదిలీపై వెళ్లినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం వెల్దుర్తి పి హెచ్ సి లో 9 మంది విధులు నిర్వహిస్తుండగా అందులో నుంచి నలుగురు డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలకు బదిలీ అయినట్లు, వర్కట్ పల్లి పీహెచ్సీలో ప్రస్తుతం పని చేస్తున్న 9 మంది సిబ్బంది లోని 7గురు సిబ్బంది ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్ పై, వలిగొండ పిహెచ్సిలో ప్రస్తుతం ఎనిమిది మంది సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా అందులో ఇద్దరు ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్ పై, ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి తొమ్మిది మంది డిప్యూటేషన్ పై ,అడ్డగూడూరు పిహెచ్సిలో ప్రస్తుతం 8 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా అందులో నుంచి నలుగురు డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలకు, తురకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పదిమంది విధులు నిర్వహిస్తుండగా ముగ్గురు డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలకు, బొమ్మలరామారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా అందులో ముగ్గురు డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలకు, రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎనిమిది మంది విధులు నిర్వహిస్తుండగా అందులో నలుగురు సిబ్బంది ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నట్లు, అదే మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 13 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా అందులో ఐదుగురు సిబ్బంది డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలకు బదిలీ అయినట్లు, యాదగిరిగుట్ట పిహెచ్సిలో ప్రస్తుతం 13 మంది విధులు నిర్వహిస్తుండగా అందులో ఎనిమిది మంది డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలకు బదిలీ అయినట్లు గతంలో పాలన అధికారిగా పనిచేసిన అధికారికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు లిఖితపూర్వకంగా నివేదిక అందజేసినట్లు సమాచారం.

## హామీల అమలులో కాంగ్రెస్ ముందంజ

### మొదటి పేజీ తరువాయి..

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆదివారం నిర్వహించిన నూతనంగా ప్రకటించబడిన డిసిసి కార్యవర్గం ప్రమాణస్వీకారం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని మాజీ బీఆర్ఎస్ పాలనపై ఘాటుగా విరుచుకుపడ్డారు. దేశ నిర్మాణంలో ప్రధాని మోదీ లేదా ఆయన కుటుంబం చేసిన పాత్ర ఏమిటని ప్రశ్నించిన ఆయన, సావర్కర్ బ్రిటీష్ ముందు మోకరిల్లాడని వ్యాఖ్యానిస్తూ బీజేపీ సిద్ధాంతాలపై తీవ్ర విమర్శలు చేశారు.బీజేపీ నాయకులు ప్రజా సమస్యలను పక్కనపెట్టి కులాలు,మతాల మధ్య విభేదాలు రేకెత్తిస్తూ రాజకీయ లాభాల కోసం ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. సమాజంలో అసహనం పెంచి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ పాలనపై కూడా మహేష్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. సరైన ప్రణాళికలు లేకుండా పాలన సాగించి రాష్ట్రాన్ని భారీ అప్పుల బారిన పడేశారని, ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారని ఆరోపించారు .ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టును ప్రజా ప్రయోజనాల కంటే కాంట్రాక్టర్ల లాభాల కోసం నిర్మించారని ఆరోపించారు.దొడ్డు బియ్యం స్మగ్లింగ్ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, కోట్ల రూపాయలు అక్రమంగా కేసీఆర్ కుటుంబానికి చేరినట్లు ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వంలో అవినీతి విస్తృతంగా జరిగిందని విమర్శించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సన్నబియ్యం పంపిణీ, సంక్షేమ పథకాల అమలు వేగవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని బలోపేతం చేసే దిశగా ఏప్రిల్ చివరి వారంలోగా అన్ని కార్పొరేషన్ పదవులను భర్తీ చేస్తామని ప్రకటించారు. పార్టీని గ్రామ స్థాయి వరకు బలపరచే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు.రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ, బీఆర్ఎస్ పార్టీ మళ్లీ పుంజుకునే అవకాశం లేదని, భవిష్యత్తులో బీజేపీతో కలిసి పోటీ చేసే పరిస్థితి రావచ్చని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్తే రాబోయే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని మహేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ,తుంగతుర్తి ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,మందుల సామెల్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు ,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రయోజనాలే బిజెపి లక్ష్యం

### మొదటి పేజీ తరువాయి..



ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ ఆధ్వర్యంలో పార్లమెంటు పరిధిలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, కోకో క్రీడల ముగింపు కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్లాజీ హాజరై మాట్లాడుతూ రాబోయే కాలంలో దేశ రక్షణకు యువత కీలకంగా వ్యవహరించాలని, దేశ ప్రయోజనాలే బిజెపి లక్ష్యం అని అన్నారు. అందులో భాగంగానే గ్రామీణ యువకులను వెలికి తీసి క్రీడలలో ప్రోత్సహిస్తున్నామని, యువత డ్రగ్స్ కు బానిసై జీవిత ఆశయాలను పాడు చేసుకోవద్దని సూచించారు. క్రీడలతో పాటు, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా క్రీడలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధాన ఉత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బి ఎల్ వర్మ,రాహుల్ సిప్లిగంజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్,మాజీ పార్లమెంటు సభ్యుడు బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గొంగిడి మనోహర్ రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, క్రీడా మహోత్సవాల జాయింట్ కన్వీనర్ పడమటి జగన్మోహన్ రెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు రత్నపురం బలరాం, చీరిక సురేష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ

### మొదటి పేజీ తరువాయి..



పుష్కరిణి తదితర ఆలయ పరిసరాలన్నీ భక్తులతో నిండి పోయాయి . విష్ణు పుష్కరిణి లో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి అమ్మ వార్లకు భక్తులు తలనీలాలు సమర్పించు కుని తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఉదయం నుండే భక్తులు స్వామి అమ్మ వార్ల దర్శనానికి క్యూలైన్లలో నిలుచు న్నారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మవార్ల ను దర్శించుకు నేందుకు వచ్చిన భక్తులతో క్యూలైన్ లన్నీ కిటకిటలాడాయి . స్వామి అమ్మవార్ల దర్శనానికి 5 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఈరోజు స్వామి వారిని దాదాపు 35 వేల మంది భక్తులు దర్శించు కున్నట్టు దేవస్థానం అధికారు లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో క్యూలైన్లలోని భక్తులు వృద్ధులు, చిన్నారులు కొద్దిగా ఇబ్బంది పడ్డారు. దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారి లడ్డు పులిహోర ప్రసాదాలను విక్రయించారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కొండ కింద గల పార్కింగ్ పరిసరాలు వాహనాలతో నిండిపోయింది. భక్తుల సంఖ్య పెరగడంతో కొండ కింద గల తులసి కాటేజ్ లో వసతి గదులు దొరకకపోవడంతో భక్తులు చెట్ల కింద కొండపైన గల పెద్ద కింద సేద తీరారు.

# నూతన విత్తన, విద్యుత్, జీ రామ్ జీ, చట్టాలను ఉపసంహరించుకోవాలి

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 22**

నకిరేకల్ లో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండలం వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన విద్యుత్ బిల్లు చట్టం, నూతన విత్తన చట్టం, రైతు కూలీలకు ఉపాధి పనుల నుండి దూరం చేసే జీ రామ్ జీ చట్టాలను ఉపసంహరించుకోవాలి భారతదేశంలో రైతులు వారికి నష్టాలు కలిగినా, దేశంలో ఉన్న ప్రజలందరికీ అన్నం పెట్టాలని ఆలోచనతో రైతులు ఈరోజు వ్యవసాయం చేస్తున్నారు. అలాంటి రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా ఈ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులు పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దిక్కు మాది రైతు ప్రభుత్వం అంటూ రైతుల యొక్క చేతులు విరిచేలా చట్టాలను తీసుకువచ్చి రైతులను ఇబ్బందుల గురిచేస్తుందని వారన్నారు. అంతేకాకుండా విద్యుత్ సవరణ బిల్లును తీసుకువచ్చి రేపు భవిష్యత్తులో రైతులు వాడే ప్రతి యూనిట్కు డబ్బులు వసూలు చేయాలని ఆలోచనలో ప్రభుత్వం ఉంది. విద్యుత్ మీటర్లు బిగించినట్లయితే రేపు వ్యవసాయం చేయడానికి ఎవరు ముందుకు రారు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, కూలీల కోసం ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ఆలోచనతో తీసుకువచ్చిందని, మోడీ ప్రభుత్వం దాని స్థానంలో వికసిద్భారత్ జిరాంజి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఈ చట్టంలో కేంద్ర ప్రభుత్వం60 శాతం, మరో 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు . దీనివల్ల ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని దురుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వి బి జిరాంజి చట్టాన్ని తీసుకువచ్చిందని వారన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. డేవిడ్ కుమార్ మాట్లాడుతూ..




రాష్ట్రంలో ఎన్సీ ఎస్ఎఫ్ ఫ్యాక్టరీలు ఉన్నాయని వాటినీ తెరిపించాలని రైతులు అనేకసార్లు ప్రభుత్వాలను కోరినా వాటి మీద ఎలాంటి స్పందన లేదని అన్నారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపైన ఒక కమిటీ వేసి ఈ ఫ్యాక్టరీలను సందర్శించి ఒక నివేదికను కూడా కమిటీ ఇవ్వడం జరిగిందని . అయినా ఇప్పటికైనా ఫ్యాక్టరీలు తెరిపించకపోవడం చాలా బాధాకరం అని వారన్నారు. రైతులు రైతు కూలీలు ప్రతి ఒక్కరం కూడా ఐక్యంగా ఉండి మనం వీటన్నింటిని కూడా సాధించుకోవడానికి ఉద్య మించాలని, అప్పుడే మనం వీటిని కాపాడుకొని భావితరాలకు అందిస్తామని వారన్నారు. ఈ సెమినార్ కు తి.రీలీళీ జిల్లా అధ్యక్షులు జ్వాలా వెంక టేశ్వర్లు అధ్యక్షత వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి, అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు బీరెడ్డి సత్తిరెడ్డి,సహాయ కార్యదర్శి సిలువేరు జానయ్య, జిల్లా కోశాధికారి గజ్జి రవి, జిల్లా నాయకులు ముస్కు హనంత రెడ్డి, వేముల శంకర్, పుట్ట సత్తయ్య, బూరుగు సత్తయ్య, అంబటి కృష్ణ మూర్తి, మామిడి ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, వెంకన్న అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఘన సన్మానం

**కేతపల్లి ప్రభాతవార్త మార్చి 22**

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకి మంత్రి హోదా గల ప్రభుత్వ విప్ బాధ్యతలు దక్కిన సందర్భంగా కేతపల్లి మండలం తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపసర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరెడ్డి సుమన్ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందడి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు వేముల వీరేశం శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా. మందడి వెంకట్రాంరెడ్డి సుమన్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే వేముల వీరేశం చూస్తున్న కృషి నాయకత్వ లక్షణాలు ఈ స్థాయికి తీసుకువచ్చాయని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ఆయన మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో. కేతుపల్లి కాంగ్రెస్ మండల



అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపిటిసి సూది రెడ్డి వెంకట్ రెడ్డి మూసి మాజీ నీటి సంఘం చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి 9వ వార్డు మెంబర్ కొండ సుధాకర్ డీలర్ సత్తిరెడ్డి లక్కపాక శేఖర్ దమోదర్ రెడ్డి ముప్పాని నర్సిరెడ్డి మామిడి వెంకన్న గుండారపు నరసయ్య మెరుగుమల్ల బిక్షం కుకుట్ల రాములు గుండెబోయిన వెంకన్న గుండెబోయిన సైదులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధికి నిజమైన గుర్తింపు

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 22**



నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం తెలంగాణ ప్రభుత్వ విప్గా నియమితులైన సందర్భంగా ఆయనకు అభి నందనలు వెల్లువెత్తుతున్నాయి. పేదల పెన్నిధిగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరుగాంచిన ఆయనకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్రకంటి ఈశ్వర్, ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల పోరం మండల అధ్యక్షులు కత్తుల దాసు తదితర ఎల్లారెడ్డిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేముల వీరేశం ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు ఈ కొత్త బాధ్యతల్లో విజయాలు సాధించాలని కోరారు.

# కుమ్మర్ల సంప్రదాయ హక్కులకు రక్షణ

**- ఎమ్మెల్యే వేముల వీరేశం తక్షణ స్పంద**

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ 22** తమ హక్కులను కాపాడాలని కోరిన కుమ్మర కుటుంబాలకు తక్షణమే స్పందించి పరిష్కారం చూపారు ఎమ్మెల్యే వేముల వీరేశం.నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కుమ్మర కుటుంబాలు తమ సంప్రదాయ హక్కుల పరిరక్షణ కోసం నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ శాసనసభ విప్ వేముల వీరేశం గారిని కలిశారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ( టి ఆర్ కె ఎస్ ) జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి ఆధ్వర్యంలో సుమారు 40 కుటుంబాలకు చెందిన కుమ్మర్లు కలిసి తమ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తరతరాలుగా చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోని ఎల్లమ్మ తల్లి గుడి వద్ద బోనాలు సమర్పిస్తూ, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే, ఇటీవల నియమితులైన ఈవో కుమ్మర్లు గుడి వద్దకు రావద్దని, బోనాలు సమర్పించవద్దని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై వెంటనే



స్పందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం సంబంధిత ఈవోతో ఫోన్లో మాట్లాడి, కుమ్మర్లకు గతంలో ఉన్న సంప్రదాయ హక్కులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో సంతోషం వ్యక్తం చేసిన కుమ్మర్లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.సాంప్రదాయ ఆచారాలను కాపాడే దిశగా తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ ఎల్లందుల లింగస్వామి, వార్డు సభ్యులు వడ్డేపల్లి నగేష్, నంద్యాల మధుసూదన్ రెడ్డి, చెరువుగట్టు దేవస్థానం ధర్మకర్త బుల్గొరి కృష్ణతో పాటు కుమ్మర సంఘం నాయకులు బొడ్డుపల్లి హుస్సేన్, సత్తయ్య, శంకర్, వెంకటేష్, రాములు, రాచకొండ శంకర్, శేఖర్, లింగయ్య, రామలింగయ్య, సుదర్శన్, బుచ్చమ్మ, కలమ్మ, అండాలు, లక్ష్మి, ప్రమీల, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ప్రమాదవశాత్తు ఎన్ఆర్ఐ శ్రీనివాస చౌదరి మృతి

**హుజూర్ నగర్ రూరల్, మార్చి22,ప్రభాతవార్త:**



హుజూర్ నగర్ మండలంలోని శ్రీనివాసాపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యలమంచిలి శ్రీనివాస చౌదరి ఆదివారం మృతి చెందారు. బంధువులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున నిద్ర లేచి మెట్లు దిగుతుండగా ప్రమాదవశాత్తు జారీ క్రింద పడి అపస్మారక స్థితి లోకి వెళ్ళాడు. కొద్ది సేపటి తరువాత గమనించిన కుటుంబ సభ్యులు హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన డాక్టర్ లు అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు . శ్రీనివాసచౌదరి తన స్వగ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాల లో అనేక సేవా కార్యక్రమాలు చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. పలువురు నాయకులు , ప్రజలు ఆయన బౌతికఖాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.


# రోహిణి నక్షత్రం సందర్భంగా సుదర్శన హోమం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ 22**

నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం గోపలాయపల్లి గ్రామంలో కొలువై ఉన్న ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవ స్థానంలో భక్తి వాతావరణంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వ హించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేవస్థాన నిర్వహణ కమిటీ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 24వ తేదీ మంగళవారం రోహిణి నక్షత్రం పురస్కరించుకుని ఉదయం 10:30 గంటలకు శ్రీ సుదర్శన హోమం నిర్వహించనున్నారు. హోమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేయబడుతుంది.ప్రతి నెల రోహిణి నక్షత్రం రోజున సుదర్శన హోమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 28వ తేదీ శనివారం ఉదయం 10:30 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది. కార్యక్రమం అనంతరం అన్నప్రసాదం వితరణ చేయబడుతుంది.హోమం మరియు కళ్యాణ మహోత్సవంలో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి హాజరు కావాలని దేవస్థాన అధికారులు సూచించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి, కార్యనిర్వాహక అధికారి చిట్టెడి వెంకట్ రెడ్డి కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం,పటికను సీజ్ చేసిన దేవరకొండ ఎక్సైజ్ అధికారులు.

**దేవరకొండ, మార్చి 22,ప్రభాత వార్త :**



నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం,పటికను బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న భారీ నిలువలను దేవరకొండ ఎక్సైజ్ అధికారులు ఆదివారం తెల్లవారుజామున పట్టుకున్నారు.పడమండపల్లి వద్ద నిర్వహించిన తనిఖీలో 1800 కేజీల నల్ల బెల్లం, 70 కేజీల పట్టికను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడిన ఇద్దరి నిందితులపై కేసు నమోదు చేసి వారు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.




# వరి పైర్లకు తెగుళ్లు ఆందోళనలో రైతులు

**నడిగూడెం, మార్చి 22, ప్రభాతవార్త**

:మండలంలో సాగుచేసిన వరి పైర్లకు తెగుళ్లు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మెడ విరుపు, అగ్గి తెగులు బారిన వరి పొలాలు పడ్డాయి. తెగుళ్ల నివారణపై రైతులు ఫోకస్ పెట్టారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి మందులను పిచికారి చేస్తూ తెగుళ్ల నివారణకు కృషి చేస్తున్నారు. దీంతో పెట్టుబడి పెరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రామాపురం, రత్నవరం, సిరిపురం, వల్లపురం, చెన్నకేశవపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, తెల్లబెల్లి తదితర గ్రామాలలో వరి పైర్లకు తెగుళ్లు సోకాయి. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి యాసంగి వరి సాగు చేయగా తెగుళ్ల బారిన వరి పైర్లు పడడంతో పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. సాగర్ ఎడమ కాలువ కింద, వ్యవసాయ బావులు, బోర్ల కింద సాగుచేసిన వరి పైర్ల కు తెగుళ్లు సోకడంతో రైతులు నివారణ చర్యలపై దృష్టి సారించారు. మరో 20 రోజుల్లో వరి పొలాలు కోయనున్నారు. ఈ క్రమంలో తెగుళ్లు సోకడం తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని రైతులు అంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు తెగుళ్ల నివారణపై సూచనలు సలహాలు ఇస్తున్నారు. వాతావరణంలో మార్పు కారణంగా పొలాలకు తెగుళ్లు సోకినట్లు రైతులు అంటున్నారు. పగటివేళ్లలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటము రాత్రి వేళల్లో చలిగా ఉండటము కారణంగా వరి పొలాలు తెగుళ్ల బారిన పడ్డాయి. పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వట్టిపల్లిలో ఘనంగా జల దినోత్సవం




**మర్రిగూడ, మార్చి22, ప్రభాతవార్త :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా వట్టిపల్లి గ్రామంలో జల దినోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకోసం నీటిని పొదుపుగా వాడాలని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామస్తులకు నీటి పొదుపుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షమయ్య, అధికారులు శాంతకుమారి, వెంకటయ్య, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంటిలో చోరీ



**మర్రిగూడ, మార్చి22, ప్రభాతవార్త :**

తాళం వేసి ఉన్న ఇంటిలో గత రాత్రి చోరీ జరిగిన సంఘటన శివన్నగూడెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలం శివన్న గూడెం గ్రామానికి చెందిన మేకల నవిత తన కొడుకుతో పాటు నివాసం ఉంటుంది. ఈనెల 21న తన ఇంటికి తాళం వేసి అదే గ్రామంలో గల తన అమ్మవాళ్ళ ఇంటిలో నిద్రించడానికి వెళ్లగా, గుర్తు తెలియని వ్యక్తులు ఆమె ఇంటితాళం పగలకొట్టి ఇంట్లో గల బీరువాలో ఉన్న సుమారు 50వేల రూపాయల నగదు దొంగిలించినట్టు బాధితురాలు తెలిపింది. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ఇట్టి విషయంలో బాధితురాలు మేకల నవిత ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎం. కృష్ణారెడ్డి తెలిపారు.

## సత్య సాయి మండలి కన్వీనర్‌గా శివకుమార్

**కొండమల్లేపల్లి, మార్చి22, ప్రభాతవార్త:**



సత్యసాయి మండలి కన్వీనర్‌గా గౌరోజు శివకుమార్ నియమిత ులయ్యారు. జిల్లా ఆధ్యాత్మిక ఇన్చార్జి బ్రహ్మానందరెడ్డి నియామక పత్రం అందజేశారు. శివకుమార్ మాట్లాడుతూ సత్యసాయి భక్తుడిగా సాయి నాకు గొప్ప అవకాశం ఇచ్చారని, సత్యసాయి సత్యమార్గంలో నడుస్తూ సత్యసాయి సేవలను మల్లేపల్లిలో ప్రారంభిస్తానని, ఈ అవకాశం ఇచ్చిన సత్యసాయి నాధుడికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ జోనల్ కోఆర్డినేటర్ మహేశ్వరం శివయ్య చారి, సమితి కన్వీనర్ వెంకన్న, నగేష్ సీతారాం, సతీష్ పాల్గొన్నారు.

## ఆకుపాముల లో జల మహోత్సవం



**మునగాల , మార్చి 22, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో జల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. వాడుకున్న నీటిని ఇంకుడు గుంతల ఇంకుడు గుంతల ద్వారా భద్రపరచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ భూగర్భ జలాల పరిరక్షణకు పాటుపడాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాధ్యతయుతంగా సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవడంలో కృషి చేయాలన్నారు. మండలంలో మంచినీటి ఎద్దడి ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల సర్పంచ్ విలాస కవి వసుంధర, నరసింహాపురం సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ఏపీఎం నరేష్ సర్పంచ్ గ్రామ ప్రజలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు
### 5 బైకులు,11వేలు నగదు స్వాధీనం

**మర్రిగూడ, మార్చి22, ప్రభాతవార్త :**

మండల పరిధిలో నిర్మానుష్య ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు అట్టి స్థావరాలపై మర్రిగూడ పోలీసులు ఆదివారం దాడులు చేసి పేకాటరాయుళ్లను పట్టుకున్నట్లు తెలిపారు. వివరాల ప్రకారం లెంకలపల్లి, సరంపేట గ్రామాల మార్గ మధ్యలోగల వ్యవసాయ బావివద్ద కొందరు పేకాట ఆడుతున్నట్లు సమగ్ర సమాచారంతో దాడి చేసి, 8 ద్విచక్ర వాహనాలు, 11వేల నగదును స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. గతవారం రోజులక్రితం రామ్‌రెడ్డిపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో పేకాటఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారంతో పేకాటస్థావరంపై మర్రిగూడ పోలీసులు దాడులు చేసి పెద్ద మొత్తంలో నగదు బైకులు స్వాధీనం చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. కాగా మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## జై భీమ్ ఆదర్శ యూత్ కమిటీ ఎన్నిక



**రాజాపేట, మార్చి 22 ప్రభాతవార్త**

రాజాపేట మండలం పాముకుంట గ్రామంలోని జై భీమ్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పట్నం గణేష్ జనరల్ సెక్రటరీ గా రఘుపతి, మోజేష్ ఉపాధ్యక్షుడుగా బి. కర్ణాకర్ డి. బాబు, జెయింట్ సెక్రెటరీ గా జీ.దానిల్ ఆర్ .దినాకర్, కోశాధికారు గా బి. శేఖర్ ఉపకోశధికారీ గా ఆర్. ఏసు ఆర్గనైజర్ సెక్రెటరీ గా జీ సన్నీ లను ఎన్నుకున్నారు

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

**నడిగూడెం, మార్చి 22, ప్రభాతవార్త :**

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో పనిచేయని బోర్ల మరమ్మతులు జరిపిస్తున్నారు. గ్రామ పంచాయతీలలో విద్యుత్ మోటార్లు పనిచేయకపోతే గుర్తించి మరమ్మతులు చేస్తున్నారు. ఈసారి ఎండలు తీవ్రంగా ఉన్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో భూగర్భ నీటిమట్టం అడుగంటుతుంది. ఈ క్రమంలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఉండేందుకు పనిచేయని బోర్లను గుర్తించి మరమ్మతులు చేయిస్తున్నారు. అవసరమైతే కొత్త బోర్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. మిషన్ భగీరథ నీరు సక్రమ సరఫరాకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్య ఏర్పడకుండా చూస్తున్నారు. మిషన్ భగీరథకు సంబంధించి పైప్లైన్లు లీక్ అవుతే వెంటనే రిపేర్లు చేస్తున్నారు. మండల పరిషత్ అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శిస్తూ తాగునీటి సరఫరా పర్యవేక్షణ చేస్తున్నారు. నీటి సరఫరాలో సమస్య ఉంటే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

## నర్సరీల్లో మొక్కల పెంపకం

**నడిగూడెం, మార్చి 22, ప్రభాతవార్త :**

మండలంలోని 16 గ్రామపంచాయతీలలో నర్సరీలలో మొక్కల పెంపకం కొనసాగుతుంది. పాకెట్లలో విత్తనాలు పోసి మొక్కలను పెంచుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొక్కల పెంపకం చేపట్టారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలను గ్రామాల్లో నాటనున్నారు. ప్రతి సంవత్సరం మొక్కలను నర్సరీలలో పెంచి జులై ఆగస్టు మాసాలలో నిర్వహించే వనమహోత్సవం కార్యక్రమంలో నాటుతారు. జనాభా ప్రకారం గ్రామాల్లో నర్సరీలలో మొక్కలు పెంచుతున్నారు. కొన్ని గ్రామాలలో 20వేల మొక్కలు పెంచుతుండగా మరికొన్ని గ్రామాలలో 40 వేల మొక్కల వరకు పెంచుతున్నారు. సర్పంచులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు నర్సరీలను తనిఖీ చేస్తున్నారు. పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. మొక్కలు ఎండ వేడిమికి తట్టుకునేలా ఏర్పాటు చేశారు. నీటి సౌకర్యం కల్పించారు. పూలు, పండ్లు తదితర మొక్కలను నర్సరీలలో పెంచుతున్నారు. మొక్కల పెంపకానికి ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

## రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్

**మునగాల, మార్చి 22, ప్రభాతవార్త :**

మునగాల మండల పరిధిలోని ఆకు పాముల, రేపాల, మునగాల రైతు వేదికల్లో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ వీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చూపించడం జరిగింది. ప్రభుత్వంలో రైతుల కు అందించే రైతు భరోసా వివరాలను పూర్తిస్థాయిలో వీడియో ద్వారా చూపించడం జరిగింది. మండలంలోని రైతులు ఆయా క్లస్టర్ల పరిధిలో రైతు వేదికలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో ఏఈవోలు నాగు, భవాని, మహిత రైతులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త**



రాష్ట్ర బడ్జెట్లో తగిన నిధులు కేటాయించక ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ బీసీ నాయకులు మురహరి రవి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో పేటలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి న రాష్ట్ర బడ్జెట్ బీసీలకు అన్యాయం చేశారన్నారు. గత బడ్జెట్లో కేటాయించిన నిధులను సగం కూడా ఖర్చు చేయరు ఇప్పుడు కూడా బడ్జెట్లో బీసీలకు ఏ ఒక్క కులానికి కూడా వ్యక్తిగత లోన్లు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ విధానాన్ని మార్చుకొని బీసీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు.

## డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టాలి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 22:**

మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలని హాలియా సీఐ సతీష్ రెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విద్యార్థి, యువజన ఉత్సవాల సందర్భంగా సే నో టు డ్రగ్స్ నినాదంతో హాలియాలో ఆదివారం నిర్వహించిన 2కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ప ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి విద్యార్థులు ముందుండాలన్నారు. గంజాయి మత్తు పదార్థాలు సేవించడం ద్వారా ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ భవిష్యత్తు నాశనం అవుతాయన్నారు. గంజాయి విక్రయం వినియోగంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామనీ, కావున ఎవరైనా అక్రమ కార్యక్రమాలలో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు యువతలో చైతన్యం తీసుకువస్తాయని తెలిపారు. దేశం స్వాతంత్రం కోసం తన ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ ఆశయాలు నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజ మార్పుకు కట్టుబడి ముందుకు వెళ్లాలన్నారు. సామాజిక సమస్యపైన 2కే రన్ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ



ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల విద్యాధికారి తరి రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్, డివిజను అధ్యక్షులు నల్లవెల్లి జగదీష్, ఎంఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మంద నరేందర్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రాజు, కత్తి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి వెంకన్న, కారంపూడి ధనమ్మ, కత్తి కోటిరెడ్డి, ప్రశాంతు, వీరసింగ్, వెంకట్ రెడ్డి, రాజేష్, చంద్రశేఖర్, జయకృష్ణ, వర్షిత్, చంద్రం, విద్యార్థులు, వివిధ ప్రజాసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## తాటి రామచంద్రం జ్ఞాపకార్థంగా చలివేంద్రం ప్రారంభం

చౌటుప్పల్, మార్చి 22ప్రభాతవార్త,చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ తాటి రామచంద్రం ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాటి రామచంద్రం సేవా సమితి నేతృత్వంలో తాటి రామచంద్రం జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆదివారం మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తో కలిసి మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటి రామచంద్రం కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. వారి జ్ఞాపకార్థంగా సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం ప్రతీ సంవత్సరం వేసవి కాలంలో చలివేంద్రమును ఏర్పాటు చేసి ప్రజల దాహన్ని తీరుస్తున్నందుకు గాను వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ యాదాద్రి భువనగిరి



జిల్లా చైర్మన్ పాశం సంజయ్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు పిల్లలమర్రి మధుసూదన్, పాక చిరంజీవి, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి, సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చెరుకు లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ, నాయకులు గోశిక రవి, గుర్రం వెంకటేశం, గోశిక ప్రభాకర్, బొబ్బిళ్ళ రాజేందర్, రఫీ, బొంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల డిక్లరేషన్ ను పూర్తిగా అమలు చేయాలి

త్రిపురారం, మార్చి 22. ప్రభాతవార్త:.



ఎస్సీల అభ్యున్నతి కొరకు ప్రభుత్వం ఈ ఎస్ సి అభివృద్ధి నిధులతో పాటు, ఎస్సీ ఉప ప్రణాళిక నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి చేవెళ్ల డిక్లరేషన్ ను పూర్తిగా అమలు చేయాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం సంఘ నాయకులు బైరం కృష్ణ,కలకొండ వెంకటేశ్వర్లు లు స్థానికంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్రణాళిక ద్వారా బడ్జెట్ లో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని, బడ్జెట్లో ప్రతిపాదించిన నిధులలో కేవలం 40 శాతం మాత్రమే వారి అభివృద్ధికి ఉపయోగించడం శోచనీయమన్నారు. 2024 2025 వార్షిక ప్రణాళికలో ఎస్సీల అభివృద్ధి కొరకు సబ్ ప్లాన్ ద్వారా 40,000 కోట్ల రూపాయలు ప్రతిపాదించి, కేవలం 11000 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో ఎస్సీల అభివృద్ధి కొరకు కేటాయించిన 37 వేల కోట్ల రూపాయలను పూర్తిస్థాయిలో వారు అభివృద్ధి కొరకు ఖర్చు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు దైద రవి, రేపూరి కొండలు, తిరపతయ్య, వెంకటేశ్వర్లు, గిరి, కొండలు తదితరులున్నారు.

# తెలంగాణ బడ్జెట్ లో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం

**బీఆర్ఎస్ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్**

**చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త,**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు అన్యాయం చేశారని చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు, దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ఆరోపించారు. చౌటుప్పల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో టాప్ గేర్లో ప్రభుత్వ నడిస్తే కాంగ్రెస్ హయాంలో రివర్స్ గేర్ లో ప్రభుత్వం నడుస్తుందన్నారు. ప్రతి సంవత్సరం బీసీలకు 20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి మూడు సంవత్సరాల పేరు మీద సగం కూడా కేటాయించలేదని, మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టింది, రుణమాఫీ పూర్తిగా చేయలేదన్నారు. బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 2.80 లక్షల కోట్లు అప్పు చేస్తే కాంగ్రెస్ రెండున్నర సంవత్సరాల పాలనలో 3.75 లక్షల కోట్లు అప్పు చేసిందని, ప్రాజెక్టుల ప్రస్తానం లేదు, నిరుద్యోగుల ప్రస్తావన లేదు, జర్నలిస్టుల ప్రస్తావన లేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో



ప్రజలను మోసం చేసిందని, తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేదంటే ప్రజలే కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్తారని నిరంజన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, రైతుబంధు జిల్లా మాజీ డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, నాయకులు బాతరాజు యాదగిరి, చిన్నగోని వెంకటేశం, బాతరాజు లింగస్వామి, సోమ శ్రీధర్ రెడ్డి, ఉదిరి రాకేష్, గంగాదేవి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**గుర్రంపోడు, మార్చి 22,ప్రభాతవార్త**

:తెలంగాణ బడ్జెట్లో విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ కోసం నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ, నల్గొండ దేవరకొండ ప్రధాన రహదారిపై గుర్రంపోడు మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసనలో పార్టీ శ్రేణులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు బైఠాయించారు..సుమారు గంట పాటు సాగిన ఈ నిరసనతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారులను రోడ్డుపై నుంచి తొలగించి, ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షునికి ఘనంగా సన్మానం

**గుండాల, మార్చి 22 ప్రభాతవార్త**

:జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఏలూరి రామ్ రెడ్డి ని మాసాన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ క్యాడర్ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు బత్తిని స్వామి, చిర్ర ఆంజనేయులు, పాలడుగు నర్సయ్య, ఎలిపెద్ది శోభాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ పాలడుగు ఐలయ్య, చించు ఆంజనేయులు, లగ్గాని లింగయ్య, పాలడుగు కొండయ్య, మహంకాళి ఎల్లయ్య, పాలడుగు నరేష్, మహంకాళి రామచంద్రు, పాలడుగు నరసయ్య, పాలడుగు మధు, ఎలిపెద్ది వీరారెడ్డి, పాలడుగు స్వామి, పాలడుగు చింటూ, పాలడుగు రాములు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, ఏలూరి రామ్ రెడ్డి గారి నియామకం పార్టీకి మరింత బలం చేకూర్చుతుందని, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



**రామన్నపేట, మార్చి 22 ప్రభాతవార్త**

మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన ఏలూరి రవి ఇటీవల హైదరాబాదులో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న గ్రామానికి చెందిన బి.ఎన్. గౌడ్ రవి పిల్లల చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తానని తెలుపుతూ ఆదివారం బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఇతర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గట్టు యాదయ్య, పుట్టల మహేష్, మేడి సంతోష్, గట్టు బాలు, భూలచి నరసింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు వెంకటరెడ్డి ఎంపిక

**గుర్రంపోడు, మార్చి 22,ప్రభాతవార్త:**

గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గుర్రం వెంకటరెడ్డి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనారు. ఈ నెల 20 నుంచి 25 వ తేదీ వరకు ఢిల్లీలో జరుగుతున్న జాతీయస్థాయి వాలీబాల్ పోటీలో పాల్గొంటున్నారు. ఇటీవల హైదరాబాద్లో ఎల్బీ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ వాలీబాల్ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చి అఖిల భారత సివిల్ సర్వీసెస్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనారని డీవైఎస్‌పీ అక్బర్ అలీ తెలిపారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తి యాదగిరిరెడ్డి, ఉపాధ్యాయులు, వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి, బాలునాయక్‌లు అభినందించారు

# ముస్సిపాలిటీలో గొడవలను ప్రోత్సహిస్తే సహించేది లేదు...



**చండూరు,మార్చి22,ప్రభాతవార్త:**

చండూరు ముస్సిపాలిటీలో గొడవలను ప్రోత్సహిస్తే సహించేది లేదని బిజెపి నాయకులు అన్నారు.చండూరు ముస్సిపాలిటీలో గల అతిధి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బిజెపి నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం మాట్లాడుతూ ఇటీవల జరిగిన ముస్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపిపార్టీకి ఒక్కవార్డులో మాత్రమే డిపాజిట్ వచ్చిందని కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ పార్టీ పొత్తు పెట్టుకొని 7సీట్లను గెలుచుకుంటే బిజెపిపార్టీ ఎలాంటి పొత్తులు లేకుండా 4సీట్లలో 2వ స్థానంలో ఉన్నదని అన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఎలాంటి డబ్బులకు,మద్యానికి లొంగకుండా బిజెపికి అత్యధిక ఓట్లు వేశారన్నారు.భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు గొడవలని ప్రోత్సహిస్తున్నారని కావాలని పథకం ప్రకారమే బిజెపి కార్యకర్తలపై దాడి చేశారని అన్నారు.ఈ గొడవను జాతరలో జరిగినదని మాట్లాడటం విడ్డురంగా ఉన్నదన్నారు.

చండూరు ముస్సిపాలిటీలో భారతీయ జనతాపార్టీ రోజురోజుకు బలపడుతుందని,దీనిని తట్టుకోలేక బిజెపి కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులు డా.గంగిడి మనోహర్‌రెడ్డి,డా.నాగం వర్షిత్‌రెడ్డిలను విమర్శించే ముందు ఆత్మవిమర్షణ చేసుకోవాలని అన్నారు.మాజీ పట్టణ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి మాట్లాడుతూ చండూరులో గత వారంరోజుల క్రితం జరిగిన ఈదాడిని బిజెపిపార్టీ ఖండిస్తుందన్నారు.ఈ గొడవలో కాంగ్రెస్‌పార్టీ వాళ్లు 4గురు మాత్రమే ఉన్నారని చెబుతున్నారని మరి బిఆర్ఎస్‌పార్టీ వారు 12మంది అక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు.పక్కా పథకం ప్రకారమే మద్యం సేవించి బిజెపి వారిపై దాడికి పాల్పడ్డారన్నారు.బిజెపిపార్టీ మునుగోడు ఇంచార్జ గంగిడి మనోహర్ రెడ్డిపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సోమ నర్సింహా,జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు,జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి,బూతరాజు శ్రీహరి,జిల్లా నాయకులు వరికుప్పల గిరి ,యువ మోర్చా నాయకులు పేర్ల గణేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్,బిజెవైఎం ,మునుగోడు అసెంబ్లీ కో కన్వీనర్ మాదగోని స్వామి,పట్టణ నాయకులు తడకమల్ల శ్రీధర్,సామ వెంకట్‌రెడ్డి,దోటి శివ,బూతరాజు వేణు,వేముల పవన్,నవీన్, నరేష్,గణేష్ ,సాయి,శ్రవణ్, రామకృష్ణ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ బీమా పథకం పేద ప్రజలకు వరం....

## మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్

చండూరు,మార్చి22,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం,ఆర్థికశాఖ మంత్రి బట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రంలోని ప్రజలందరికీ ఇంటింటికి ఇందిరమ్మ ఐదు లక్షల రూపాయల భీమా సౌకర్యాన్ని కల్పించడంపట్ల ప్రజల్లో ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం అవుతుందని చండూరు ముస్సిపాలిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన బడ్జెట్ తన జీవిత కాలంలో ఎప్పుడూ చూడలేదని,పేద ప్రజల పక్షాన నిలవడం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని,అందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా అవసరాలను గుర్తించి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలు అందుకుంటుందని,అదేవిధంగా



ఇంటింటికి ఇందిమ్మ ఐదు లక్షల బీమా సౌకర్యం ప్రతి ఒక్క కుటుంబానికి వర్తింపజే యడం తెలంగాణ రాష్ట్రం మినహా మరే రాష్ట్రంలో సాధ్యమయ్యే పని కాదని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమపథకాలతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. జూన్2నుండి ఇంటింటికి ఇందిరమ్మ ఐదు లక్షల బీమా సౌకర్యం ప్రారంభం అవుతుండడంతో కుటుంబంలో ఏ ఒక్కరు సహజ మరణం పొందిన ఆ కుటుంబానికి ప్రభుత్వం 5లక్షల రూపాయల ఇందిరమ్మ బీమా పథకం అసరాగా నిలిచి భీమా మొత్తాన్ని అందజేస్తుందని చెప్పారు.అదేవిధంగా ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందించడానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు జరిగిందని, మూడురోజులపాటు పాలు,మరో మూడురోజులపాటు రాగిజావను విద్యార్థులకు అందించి రక్తహీనత నుండి విద్యార్థులను ఆదుకుంటుందన్నారు.ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఇకపై మధ్యాహ్న భోజనం అందజేస్తుండగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింప చేయడానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు జరిగిందని,రాష్ట్రంలోని మరో రెండు లక్షల మందికి కొత్తగా ఆసరా పెన్షన్లు అందించడానికి బడ్జెట్లో కేటాయింపులు జరపడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అనంత చంద్రశేఖర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో 2 మున్సిపాలిటిలు ఉంటే జనరల్ స్థానాల్లో బిసిలకు ఛైర్మెన్ పదవులు ఇచ్చి బిసి పక్షపాతిగా నిలిచారని అన్నారు.

# ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా

## 30న నిరాహార దీక్ష

**కొండమల్లేపల్లి,మార్చి22,ప్రభాతవార్త:**

30ఏళ్ల సుదీర్ఘ పోరాటం,వేలాది మంది త్యాగాలు,అలుపెరగని ఆశయాల ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ నావ తీరం చేరుకున్నదని జిల్లా రామాంజి సైదులుమాదిగ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో విజయం సాధించినప్పటికీ యావత్ మాదిగ సమాజం నిరంతరం ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని,వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను,జనాభా దామాషా ప్రకారం మనకు రావాల్సిన వాటాను



సాధించుకునేందుకు మేడి పాపన్న మాదిగ గారి నాయకత్వంలో మరో చారిత్రాత్మక పోరాటానికి సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారాయికానీ మాదిగల తలరాతలు మాత్రం మారలేదని,గత ప్రభుత్వాల మోసాలను తిప్పికొట్టి,మార్పు కోసం కాంగ్రెస్ వైపు నిలిచిన మాదిగ జాతికి నేడు నిరాశే ఎదురవుతోందని ఆవేధన వ్యక్తం చేశారు. చేవెళ్ల డిక్లరేషన్ సాక్షి గా ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయని,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అభయ హస్తం,12 లక్షల ఆర్థిక సాయం హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నిధులులేని ఎస్సీ కార్పొరేషనుకు ఛైర్మన్‌ను నియమించారు కానీ,నిధుల ఊసే లేదని,భూముల దోపిడీ లీడ్ క్యాప్ భూములు,దళితుల అసైన్డ్ భూములు నేడు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు.రుణాల పేరుతో అప్లికేషన్లు చేయించుకుని,నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని,మన వాటా మనం అడిగితేనే వస్తుందని,పోరాడితేనే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొండేటి మధు,దేవరకొండ నియోజకవర్గ ఎమ్మార్పిఎస్ అధికారిక ప్రతినిధి అందుగుల సీతయ్య,మండల నాయకులు ఏ.చెన్నకేశవులు,ఏ.అనిల్,ఏ.గుణశేఖర్,శ్రీను,లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్...

**చింతపల్లి,మార్చి22,ప్రభాతవార్త:**



శ్రీరామ నవమి జాతర సందర్భంగా చింతపల్లి మండలం మోగుల మల్లెపల్లి గ్రామంలో ఈ నెల27నుంచి ఎం.పిఎల్ సీజన్ 1 క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ ముద్దం మల్లేష్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ క్రికెట్ శ్రీశ్రీశ్రీ కూర్మాచలం సీతారామచంద్ర స్వామి జాతరలో భాగంగా జిల్లా స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ మండలం జట్టు అయిన ఈ టోర్నీలో పాల్గొనవచ్చన్నారు.టోర్నీలో పాల్గొనాలనుకునే జట్టు ముందుగారూ.2000 ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.టోర్నీలో విజయం సాధించిన జట్టుకు మొదటి బహుమతి రవిశంకర్‌రెడ్డి (కుర్మపల్లి)రూ.50వేలు,ద్వితీయ బహుమతి రూ.25వేలు స్థానిక సర్పంచ్ ముద్దం మల్లేష్ అందజేయనున్నట్లు తెలిపారు.టోర్నీలో పాల్గొనే జట్టు ఆర్గనైజర్లు అబ్బయ్య 9000304430,సురేష్ 939894542,అనిల్ 6303197266నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీఫీజు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని కోరారు.ప్రతి మ్యాచ్ కి 10ఓవర్లు,సెమి ఫైనల్‌కి 12ఓవర్లు కాగా,ఫైనల్ మ్యాచ్‌కి 15ఓవర్లు ప్రతి జట్టు నియమ నిబంధనల ప్రకారమే ఆడాలన్నారు.ఈ టోర్నీ దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు సర్పంచ్ ముద్దం మల్లేష్ తెలిపారు.

## మరియమ్మకు నివాళులర్పించిన మాజీ ఉపసర్పంచ్



**చండూరు రూరల్,మార్చి22,ప్రభాతవార్త:**

గుండ్రపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తీగల సుభాష్ తల్లి మరియమ్మ అకాల మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న గుండ్రపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాసాల జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి ఆదివారం సుభాష్ కుటుంబాన్ని పరామర్శించి మరియమ్మకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు.

## రాపోలుకి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల పరామర్శ



**మర్రిగూడ,మార్చి22,ప్రభాతవార్త :**

మర్రిగూడనికి చెందిన టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి తల్లి జంగమ్మ ఇటీవల మృతి చెందారు.ఆదివారం ఆమె దశదినకర్మ కు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరై జంగమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బచ్చు రామకృష్ణ, సీనియర్ నాయకుడు రామిడి వెంకటరమణారెడ్డి, నల్ల యాదయ్య,ఊరిపక్క సరిత నగేష్,మారగొని రామన్న, చెరుకు శ్రీరామ్‌గౌడ్,సీనియర్ జర్నలిస్టు కుక్కడపు ముత్యాలుగౌడ్, నల్ల చంద్రశేఖర్‌గౌడ్,కొండాపురం నరేష్,నాయకులు వట్టికోటి శేఖర్,పగడాల రఘు,లపంగి భిక్షం,పగడాల శ్రీశైలం,సల్వోజు శ్రీనివాసచారి,గుణగంటి వెంకటేష్, గౌడ్,మాద సత్తయ్య,ఈద అభిరామ్,వడ్లకొండ వెంకటేష్, ఉన్నారు.

## ప్రభుత్వ విప్ వేములను కలిసి.. శుభాకాంక్షలు తెలిపిన దయాకర్ రెడ్డి

**చిట్యాల రూరల్, మార్చి 22, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి ఆదివారం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, జ్ఞాపిక అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేముల వీరేశం ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించడం నకిరేకల్ నియోజకవర్గానికి గర్వకారణమని అన్నారు. ఎమ్మెల్యే నాయకత్వంలో నకిరేకల్ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారంలో సంక్షేమ పథకాల అమలులో ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల



అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి, మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంతంగి రంగారావు, వరకాంతం అంజిరెడ్డి, దేవస్థానం చైర్మన్ బుస్సు శ్రీనివాస్, మాజీ చైర్మన్ గోపగోని నర్సింహా, బండ అంజయ్య, బొడిగె బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల రూరల్, మార్చి 22, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ బుస్సు శ్రీనివాస్ పలువురు పార్టీ నాయకులతో కలిసి ఆదివారం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేముల వీరేశం ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించడం నకిరేకల్ నియోజకవర్గానికి గర్వకారణమని, వేముల నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రజలకు మరింత చేరువగా ఉండి సమస్యలను పరిష్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుల కృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బండ గిరిజ అంజయ్య, దేవాలయ మాజీ చైర్మన్ గోపగోని నర్సింహా, వార్డు మెంబర్స్ కుర్మతి భిక్షపతి, నాయకులు బొడిగె బాలరాజు గౌడ్, గోపగోని లింగస్వామి, కాసర్ల నర్సింహా, బుస్సు మధుసూదన్, జోగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 22**

నకిరేకల్ లో శాలివాహన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వం విప్ నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం నకిరేకల్ కుమ్మర్ల ఆధ్వర్యంలో జరిగిన శాలివాహన జయంతి కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ప్రభుత్వం విప్ లీలితి వీరేశం పాల్గొని శాలివాహన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అరిపించారు లీలితి మాట్లాడుతూ శాలివాన శకం గొప్పదని అదేవిధంగా మనిషి పుట్టుక నుండి చావు వరకు కుమ్మర్లతో సమాజానికి ఎంతో అవసరం ఉంటుందని కుమ్మర్లు చేసే మట్టి పాత్రలతో మానవ మనుగడ ముందుకు సాగుతుందని ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే అన్నారు కుమ్మర్లకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని హక్కులు కల్పిస్తామని తెలిపారు ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్. పన్నాల రాఘవరెడ్డి .మున్సిపల్ వైస్ చైర్మన్



మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి. కౌన్సిలర్లు గాజులు సుకన్య శ్రీనివాస్. గడ్డం స్వామి. యాసారపు వెంకన్న .సైదులు గౌడ్. బిక్షం రెడ్డి . కుమ్మర సంఘం నాయకులు దొమ్మాటి సైదులు ప్రజాపతి, శాతరాజు వెంకటేశ్వర్లు, నడికుడి ఉమా రాణి వెంకటేశ్వర్లు . తీగుళ్ల యహదాస్. గంగాధర్ పద్మ . గర్షకోటి సైదులు. సాకుంట్ల నరసింహ .ఏడుకొండల వెంకన్న, సుగ్రీవులు మారుపాక నరసయ్య గంగాధరి భద్రయ్య. నడికుడి రాజేష్. నడికుడి ప్రశాంత్, జానీ. పోరెండ్ల శివ, ప్రవీణ్. సైదులు .శివ, యహోదాసు యాదయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## యాసంగి 2025,26 రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం ప్రారంభం

**కేతేపల్లి .ప్రభాతవార్త. మార్చి 22**



కేతేపల్లి మండలంలో ఉన్న రైతు వేదికల ద్వారా మండలంలోని వివిధ గ్రామాల రైతులు వీక్షించడం జరిగింది ఆదివారం రోజు మధ్యాహ్నం 4 గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రిచే నేరమట్ట గ్రామం సిద్దిపేట జిల్లాలో యాసంగి 2025/26 గాను రైతు బరా సన్నిధిలో విడుదల కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతులకు ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు రైతులు వరి పంటలతో పాటుగా ఇంకా లాభసాటిగా ఉన్న ఉద్యాన పంటలైన ఆయిల్ ఫామ్ పండ్ల తోటలు సాగు చేయవలసిందిగా ప్రోత్సహించారు రైతులు విధిగా పంట మార్పిడి వైపు అడుగులు వేసి అధిక లాభాలు పొందాలని తెలిపారు రైతుల పెట్టుబడి కోసం ఎవరు మీరు ఆధారపడకుండా ప్రభుత్వమే ఎకరానికి 12000/. సంవత్సరానికి ఇస్తున్నది కేదిపల్లి మండల పరిధిలో రైతు భరోసా ఆసంగి 2025 / 26 కోసం మొదటి విడతలో భాగంగా 1357 మంది అన్నదాతలకు 6.73 కోట్లు రూపాయలు రైతు భరోసా ద్వారా అందించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో కేతపల్లి మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం. వ్యవసాయ విస్తరణ అధికారులు బాలరాజు. నాగరాజు. ఉమేష్. వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతు సోదరులు పాల్గొన్నారు

## యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 22**



యువత స్వయం ఉపాధితో ముందుకు సాగుతూ ఆర్థిక అభివృద్ధి పొందాలని నార్కెట్పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ అన్నారు. ఆదివారం నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మేకల ఉదయ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన బెల్లం చాయ్ వ్యాపార సముదాయాన్ని ఆయన ప్రారంభించి నిర్వాహకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నడింపల్లి నరేష్ యాదవ్, వడ్డేగోని రామలింగం, ఆమనగంటి ఐలయ్య, మెడబోయిన శ్రీను, నడింపల్లి మల్లేష్, మాదాసు నరేష్, సంపత్, జెనిగా ఐలయ్య, బషీర్ తదితరులు పాల్గొని ప్రారంభించిన వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.




## బిజెపి ఛలో అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చెయ్యాలి


**కట్టంగూర్, మార్చి 21, ప్రభాతవార్త,**



అవినీతి, అరాచక కమిషన్ల పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదిస్తూ బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని వియవంతం చెయ్యాలని బిజెపి జిల్లా నాయకులు గున్నాల నాగరాజు అన్నారు. ఆదివారం కట్టంగూర్ మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తుందన్నారు. ప్రజల బతుకులను ఆగం చేస్తూ భావితరాలను భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అరాచక, కమీషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని కట్టంగూర్ మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యా లని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అయితగోని శివ గౌడ్, బత్తిని నాగరాజు గౌడ్, బొడ్డుపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి

**కట్టంగూర్, మార్చి 22, ప్రభాతవార్త,**



కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన మద్దెల శ్రీనివాస్ గౌడ్ శైలజల చిన్నారులను కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి ఆశీర్వదించారు. ఈమేరకు ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెస్సార్ గార్డెన్ లో జరిగిన చిన్నారుల నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి హాజరై చిన్నారులకు శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహగౌడ్, గోషిక అంజన్ కుమార్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణగౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, ముశం లావణ్య ఉమేష్, యర్కల శశిధర్ గౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్, పార్టీ నాయకులు మద్దెల గణేష్, మద్దెల శంకర్, మద్దెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.


## క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి చేయూత

**చిట్యాల, మార్చి 22, ప్రభాతవార్త** మున్సిపాలిటీలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన దాసరి పద్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సీయోను ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో సంతోష్ నగర్ చర్చి తరఫున క్రైస్తవ సంఘం నాయకులు పద్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కింటా బియ్యం బస్తా అందచేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘం జిల్లా అధ్యక్షులు పోకల అశోక్, సభ్యులు జాన్ ప్రకాష్ , మలాకి , పోకల సామిల్ , పోకల యేసు రత్నం, పాస్టర్ తిమోతి, శ్రీను, విజయ్, మోబిన్ , గణేష్ అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ - షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా**

**ఎమ్మెల్యే బాలు నాయక్.**



**దేవరకొండ, మార్చి 22,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 251 మందికి గాను 92,61,000/ రూపాయల విలువ గల చెక్కులను స్వయంగా లబ్దిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలలో ముఖ్య మంత్రి సహాయనిధి కింద మంజూరు అయిన 3526 చెక్కులను గాను దాదాపు 16కోట్ల రూపాయలు లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది. అలాగే 293మందికి లివీది ద్వారా దాదాపు 9కోట్ల రూపాయలతో మెరుగైన వైద్యం అందించాం.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.



అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో సీఎం సహాయనిధి ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థికంగా సహాయం చేయడం కోసం ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.జూన్ 2వ తేదీ 2026 నుంచి రాష్ట్రంలో సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా పేద, మధ్య తరగతి, ధనిక అని తేడా లేకుండా రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా అందించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఎంతో ఉపయోగకరమణి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ

**నల్గొండ టౌన్ మార్చి 22, ప్రభాత వార్త:**

నల్లగొండ పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతున్న పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారి ప్రగతి విద్యా నికేతన్, హైదరాబాద్ లో 6,7 తరగతులకు ఉచిత ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్షను నిర్వహించి, పరీక్షా కేంద్రంలో పరీక్షా పత్రాలను విడుదల చేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ.. 1995లో హైదరాబాద్ శివారులో గల ప్రగతి నగర్ లో ఏర్పాటుచేసిన పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించు ప్రగతి విద్యా నికేతన్ వారు ప్రతి గ్రామం నుండి నిరుపేదలైనటువంటి తెలివైన విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నారు, ఇప్పటికే ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల, మరియు హాస్పిటల్ విశిష్టమైన సేవలు



అందిస్తున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా బడుగు బలహీన విద్యార్థుల కోసం ఉచితంగా విద్యను అందిస్తుందని అన్నారు.అంతేకాకుండా వారు స్థిరపడే వరకు వారికి కావలసినటువంటి విద్యను అందుకు కావలసిన ఆర్థిక వనరులను కూడా ఏర్పాటు చేస్తున్నందున పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. ఇప్పటికే కొన్ని వందల మందికి డిగ్రీ వరకు విద్యను అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, నలపరాజు వెంకన్న, కొమర్రాజు సైదులు,,,. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులపై అవాకులు చవాకులు పేలుతున్న గరికపాటిపై చర్యలు తీసుకోవాలి

**ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డిమాండ్**



**నల్గొండ టౌన్ మార్చి 22, ప్రభాత వార్త:** పేద విద్యార్థుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలపై అపనిందలు మోపుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన గరికపాటి నరసింహారావుపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డిమాండ్ చేసినారు. నల్లగొండ పట్టణంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ.. ప్రవచనాల పేరుతో పిల్లలపై అసభ్యంగా అవమానకరంగా మాట్లాడిన గరికపాటి మాటలు పూర్తి అవమానకరంగా ఉన్నాయని, విద్యార్థులను శోభనం పెళ్లి కొడుకుతో పోల్చడం అనేది విద్యార్థుల లోకాన్ని అవమానించడమే అని ఆమె అన్నారు. పేద పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని చెప్పడం వారు పేదరికాన్ని ఎగతాళి చేయడమేనని అన్నారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న మధ్యాహ్న భోజనం విద్యార్థుల హాజరు పెరగడానికి డ్రాప్ అవుట్ తగ్గించడానికి పౌష్టికాహారం లోపాన్ని తగ్గించడానికి అని ఆమె అన్నారు. పేద పిల్లలకు అందించే భోజనంపై అలా మాట్లాడడం దుర్మార్గమని ఆమె అన్నారు.

# స్వాన్ ఆర్థిక భరోసా

**– పూర్వ విద్యార్థి కుటుంబానికి లక్ష రూపాయల సహాయం**

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 22** నార్కెట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, స్వాన్ సభ్యులు సత్యరాములు (ఉమారాణి) పదవ రోజు దశదిన కర్మ కార్యక్రమంలో స్వాన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ దురదృష్టకర ఘటనతో తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు.స్వాన్ అధ్యక్షులు మామిళ్ళ సత్తిరెడ్డి ఆధ్వర్యంలో "స్వాన్ ఆర్థిక భరోసా" కార్యక్రమం కింద సత్యరాములు పిల్లలకు రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) నగదు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యాన్ని కల్పిస్తూ, కష్టకాలంలో తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సత్యరాములు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తామని స్వాన్ సభ్యులు పేర్కొన్నారు.సంక్షోభ సమయంలో పూర్వ విద్యార్థులు కలసికట్టుగా ముందుకు రావడం సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో స్వాన్ వైస్ ప్రెసిడెంట్ మామిడి సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు పులిజాల నర్సింగ్, వైస్ ప్రెసిడెంట్ కన్నబోయిన నరసింహ, జనరల్ సెక్రటరీ మెరుగు శ్రవణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ బొబ్బలి సైదులు, ప్రతినిధులు కుంభం సత్యనారాయణ రెడ్డి, సంధ్య, లింగయ్య, దుర్గయ్య, నవీన్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# మెగా హెల్త్ క్యాంప్

**నల్గొండ ప్రభాత వార్త మార్చ్ 22**



చందంపేట మండలం పరిధిలో తేది:24.03.2026(మంగళ వారం) రోజున పి.హెచ్.సి చందంపేట యందు ఆరు విభాగాలకు సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు.. (బి.పి,షుగర్ మొదలగు వ్యాధులకు సంబంధించి. స్త్రీల వైద్యనిపుణులు చిన్న పిల్లల వైద్యనిపుణులు. ఆర్థోపెడిక్ (ఎముకల) వైద్య నిపుణులు... కంటి వైద్యనిపుణులు డెంటల్(వంటికి వైద్యనిపుణులు విచ్చేయుచున్నారు డాక్టర్లు చెక్ చేసి అక్కడే అప్పుడే ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి అప్పటికప్పుడు రిపోర్టు పరిశీలించి మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుంది.కాబట్టి ఈ గొప్ప యొక్క అవకాశాన్ని చందంపేట గ్రామం మరియు ..చందంపేట,నేరేడుగొమ్ము మండలాల ప్రజలు అనేక గ్రామాల నుండి విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని ఈ యొక్క ..మెగా హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకొనగలరని కోరారు

# సీజింగ్ వాహనాల వేలం పాట

**ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.**

**దేవరకొండ, మార్చి 22, ప్రభాతవార్త:** మార్చి 24వ తేదీ మంగళవారం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ నందు వివిధ కేసులలో పట్టుబడి సిజ్ అయినటువంటి ఫోర్ వీలర్స్, ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు దేవరకొండ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేలంపాట నిర్వహిస్తున్నమని, ఆసక్తి కలిగిన వారు మంగళవారం రోజు 10 గంటలకు స్టేషన్ దగ్గరకు వచ్చి ఫోర్ వీలర్ వాహనాలకు రూ.30,000, ద్విచక్ర వాహనాలకు రూ.10,000 ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. వేలంలో వాహనం దక్కని ఎడల ధారావతు తిరిగి వాపస్ ఇవ్వబడుతుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ఆయన కోరారు.

# ఎమ్మెల్యే కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన అర్చకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 22**



నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలంగాణ ప్రభుత్వ శాసనసభ విప్‌గా నియమితులైన సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని మాంద్ర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు డా. ఉత్తరపల్లి నరసింహ చార్యులు వేదమంత్రాలతో ఆశీర్వదించి, పుష్పగుచ్ఛం, గజమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొండ రమేష్, అలుదాస్ మహేష్, గుండె రవి, పున్న పాండు, పంగ రాములు, గుండు నరసింహ, మెట్టు రమేష్, నాగరాజు, కుమ్మరి కుంట్ల రమేష్, రాజేష్, బట్టు కృష్ణయ్య, మల్లి బోయిన మల్లేష్, శంకర్, ప్రజ్ఞాపురం రాజు, శివ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశంకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**భువనగిరి రూరల్ మార్చ్ 22 ప్రభాతవార్త**

హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని భువనగిరి మాజీ శాసనసభ్యులు శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీ లతో అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో చేతులెత్తేసారని అన్నారు. బీసీ,ఎస్సీలకు ప్రత్యేక సబ్ ప్లాన్లు ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చి బడ్జెట్ సమావేశాలలో ఒక్క రూపాయి నిధులు కూడా ప్రత్యేకంగా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తులకు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేకంగా నిధులు కేటాయించేవారు కానీ, ప్రజా పాలన అంటూ ఏ ఒక్క సామాజిక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. రైతుబంధు సంవత్సరానికి మూడు పంటలకు ఇస్తానని, పెన్షన్,మహిళలకు 2 వేల 5 వందలు, ప్రతి ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని అనేక మాయమాటలు చెప్పి బడ్జెట్లో ఏ ఒక్క పథకానికి కూడా



ప్రత్యేక నిధులు కేటాయించలేదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ తరుపున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య,మాజీ ఎంపీపీ అతికం లక్షీ ్మనారాయణ గౌడ్,పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇట్టబోయిన గోపాల్ , కౌన్సిలర్లు నాకోటి నగేష్, చీమల రాజు, శివ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నర్సింగరావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దేశం కోసం ధర్మం కోసం పనిచేసేది బీజేపీనే

**గుండాల, మార్చి 22 ప్రభాతవార్త:**

దేశం కోసం, ధర్మం కోసం కట్టుబడి పనిచేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. గుండాల మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాల వరకు చేరేలా కృషి చేయాలని సూచించారు. దేశంలో ప్రజలకు నిజమైన న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని పూర్తిగా ప్రజలు తిరస్కరించాల్సిన అవసరం ఉందన్నారు. జమ్ము కాశ్మీర్‌లో జరిగిన పరిణామాలకు కాంగ్రెస్ పార్టీనే బాధ్యత వహించాలన్నారు.పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ హత్య కేసు ఇప్పటికీ పూర్తిగా వెలుగులోకి రాలేదని పేర్కొన్నారు. 1977లో ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితి పేరుతో రాజ్యాంగాన్ని మార్చి పలువురు ప్రముఖులను జైలుకు పంపిన విషయాన్ని గుర్తుచేశారు.బీజేపీ ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తోందని, అటల్ బిహారీ వాజపేయి, లాల్ బహదూర్ శాస్త్రి, లాల్ కృష్ణ అద్వానీ వంటి నాయకులు దేశం కోసం చేసిన త్యాగాలు ఆదర్శప్రాయమని అన్నారు.ఆర్టికల్ 370 రద్దు ద్వారా దేశ సమగ్రతను బలోపేతం చేశామని, నరేంద్ర మోదీ ప్రభుత్వం ముస్లిం మహిళల గౌరవం



కోసం కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. రామ మందిర నిర్మాణంతో భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పామని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు పేదల సంక్షేమానికి దోహదపడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం వాటి అమలులో విఫలమైందని విమర్శించారు. ఉచిత పథకాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.గ్రామ గ్రామాన బీజేపీని బలోపేతం చేసి దేశ సేవలో ముందుండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, జిల్లా కోశాధికారి గుజ్జా సోమనర్సయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చేడ నాగయ్య, ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి, శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, సురేష్, కోశాధికారి పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్రాభి ద్దే ప్రభుత్వ లక్ష్యం

**మిర్యాలగూడ,మార్చి 22. ప్రభాతవార్త:.**



గ్రామాల సత్వర,సమగ్రా భివృద్దే ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్ ) అన్నారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు నూతన గ్రామ పంచాయతీలకు శాశ్వత గ్రామపంచాయతీ భవనాలను నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్దాస్ సుజాత సురేష్, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క శైలజ,వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాల సాధనకు కృషి చేయాలి

**మిర్యాలగూడ, మార్చి 22 ప్రభాతవార్త**



భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయాల సాధనకు విద్యార్థులు, యువత కృషి చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటి శంకర్ లు అన్నారు. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 23న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి నిర్వహించాలన్నారు. 23 సంవత్సరాల వయస్సు లో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు తృణప్రాయంగా పెట్టిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ లకు భారత రత్న అవార్డు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐమాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరావత్ శ్రీను నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్,కోరే రమేష్ మారుపాక కిరణ్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశం ను సన్మానించిన మండల నాయకులు

**మాడుగులపల్లి, మార్చి 22ప్రభాతవార్త**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను ప్రభుత్వ విప్ గా, ఎంపిక చేసినందున,మండల కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటీసీ పుల్లెం ల సైదులు ఆధ్వర్యంలో,అయన నివాసం లో,మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఆరూరి నరేష్, పందిరి మారయ్య ,గడ్డం పురుషోత్తం రెడ్డి, ఎరుకల వెంకన్న, మంగా యాదయ్య,వల్లపు దాసు అశోక్, ఉగ్గం రామకృష్ణ తదితరులున్నారు.







## కుటుంబ బాధలకు మనస్థాపం పురుగుల మందు తాగి ఆత్మహత్య.

**ఆత్మకూరు ఎం మార్చి 22 ప్రభాతవార్త.**



మండలంలో రాయి పెల్లి గ్రామానికి చెందిన నాతి మల్లయ్య గౌడ్ ఇటీవల చిన్న కారణాలతో కుటుంబ తగాలతో మనస్థాపం చెంది గడ్డి మందు త్రాగడంతో చుట్టుపక్కల వార్లు చూడడంతో వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. శనివారం రాత్రి చికిత్స పొందుతూ అతను మృతి చెందారు మృతురాలు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ హనుమంతు తెలిపారు మృతునికి ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడు

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత పాటుపడాలి

**బీబీనగర్, మార్చి 22 ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం యువత పాటుపడాలని భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 39వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు కాడిగళ్ల బాబురావు, వార్డు సభ్యులు ఆరుముల్ల లావణ్య శ్రీకాంత్, మంద భాస్కర్,మాజీ సర్పంచ్ శివగళ్ల ఇస్తరి, దేవస్థాన మాజీ చైర్మన్ భూషపాక మల్లేష్, బొడ్డు శివ బాబు, పంజాల పాండు, చిలకగూడెం బాలరాజ్, రామిడి భగవంతు రెడ్డి, పల్లెపాటి సుదర్శన్, సంకురి కృష్ణ,పరుపుగల రమేష్, మంద ప్రవీణ్, ముల్గారం భరత్, యశ్వంత్, ప్రణయ్, మనీ, నవదీప్, బిట్టు తదిపరులు పాల్గొన్నారు

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరిక



**మిర్యాలగూడ, మార్చి 22. ప్రభాతవార్త:.**

రాష్ట్రంలోని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ కొరకు పాటుపడుతుందని, దానితోపాటు సంక్షేమం, అభివృద్ధి పనులతో గ్రామాల అ భివృద్ధికి కృషి చేయడంతో పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు చెలిమెల్ల కవిత, మోతే వెంకటయ్యలు స్థానిక సర్పంచ్ వల్దాస్ సుజాతసురేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వినియోగించుకొని గ్రామ అభివృద్ధికి అందరూ రాజకీయాలకతీతంగా పని చేయాలన్నారు.

## యుటిఎఫ్ బలోపేతానికి ఏ వీ ఎస్ కృషి స్ఫూర్తి దాయకం

మిర్యాలగూడ, మార్చి 22 ప్రభాతవార్త

యుటిఎఫ్ బలోపేతానికి ఏ వీ ఎస్ చేసిన కృషి స్ఫూర్తి దాయకం అని తెలంగాణ యూ టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి అన్నారు. అప్పరి వెంకటస్వామి వర్ధంతి పురస్కరించుకొని ఆదివారం మిర్యాలగూడ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి ఏపీ లో సంఘం కోసం వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించి ఏ వీ ఎస్ చేసిన కృషి స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, ఆడావత్ చిన వెంకన్న, పాల్వాయి శ్రీనివాసు, అమరయ్య, కోడి రెక్కజయరాజు, కట్ల మధుసూదన్, అంజయ్య, బుజ్జి, శ్రీనివాసరావు, పులి సత్యం, సీనియర్ నాయకులు వెంకటప్పయ్య, జంగం సైదులు, డి సైదులు తదితరులు పాల్గొన్నారు.






## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మిర్యాలగూడ, మార్చి 22. ప్రభాతవార్త:.

ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజా సంక్షేమంతో పాటు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక రైతు వేదికలో సిద్దిపేట జిల్లా నర్మెట వేదికగా రైతులకు రైతు భరోసా నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద మూడు విడతల్లో 9000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసే కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఒక ఎకరం లోపు రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఇన్చార్జి ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, ఏఈవోలు రమేష్ నాయక్, షఫీ, గోపి, జ్యోతి, అఫ్రీన్, పలువురు సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



## మాడపాక వెంకన్న సంతాప సభను జయప్రదం చేయాలి

భువనగిరి రూరల్ మార్చి 22 ప్రభాతవార్త

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాదిగా పనిచేస్తూ న్యాయవాదులకు హక్కులు,రక్షణ చట్టం అమలు చేయాలని అనేక ఆందోళనలు నిర్వహించి మరణం వరకు ఎనలేని సేవలు చేసినటువంటి గొప్ప వ్యక్తి మాడపాక వెంకన్న మృతి తీరని లోటు అని ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్ లు అన్నారు. నేడు సూర్యాపేట పబ్లిక్ క్లబ్ నందు ముంతాప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సంతాప సభకు రాష్ట్ర, జిల్లా నాయకులు, నూతనంగా ఎన్నికైన బార్ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని వారు తెలిపారు.

## రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు అన్యాయం

ముస్తాబాద్ ప్రభాత వార్త

:శాసన సభలో ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో బీసీలకు 12511 కోట్లు కేటాయించడంపై బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి తీవ్ర ఆసంతృప్తి వ్యక్తం చేశాడు.తెలంగాణ రాష్ట్రములో బీసీల జనాభా 56 శాతం వుంటే,మొత్తం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు 3 శాతం బడ్జెట్ ను కేటాయించారని,ఈ బడ్జెట్ బీసీలకు సరిపోదని అన్నారు.గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ బడ్జెట్ ప్రవేశ పెట్టడం పట్ల బీసీ నాయకులు చాలా ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రవేశ పెట్టిన మొత్తం బడ్జెట్ ను బీసీల అభివృద్ధికి ఖర్చు చేయడం లేదని వాపోయాడు.

## రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు అన్యాయం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

శాసన సభలో ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో బీసీలకు 12511 కోట్లు కేటాయించడంపై బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి తీవ్ర ఆసంతృప్తి వ్యక్తం చేశాడు.తెలంగాణ రాష్ట్రములో బీసీల జనాభా 56 శాతం వుంటే,మొత్తం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు 3 శాతం బడ్జెట్ ను కేటాయించారని,ఈ బడ్జెట్ బీసీలకు సరిపోదని అన్నారు.గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ బడ్జెట్ ప్రవేశ పెట్టడం పట్ల బీసీ నాయకులు చాలా ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రవేశ పెట్టిన మొత్తం బడ్జెట్ ను బీసీల అభివృద్ధికి ఖర్చు చేయడం లేదని వాపోయాడు.

## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి తరలిన రైతులు,నేతలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మెట గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం జరుగుతున్న సందర్భంగా తంగళ్ళపల్లి మండలం కస్బె కట్కూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యక్రమానికి తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం లక్ష్మణ్,జూపల్లి రాజేశ్వర్ రావ్,పుట్ట భాను,కొత్త రవీందర్, స్థానిక నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు..

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ శివారులోని ఓ ఫంక్షన్ హాల్ లో సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1975 76 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది.కుటుంబ సమేతంగా హాజరైన వీరికి నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. పదవ తరగతిలో తమకు ఎదురైన అనుభవాలను తోటి పూర్వ విద్యార్థులతో పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన బాపిరెడ్డి, ఎన్నిసి నారాయణ సార్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల ప్రతాప్,అర్జం ప్రసాద్,బజ్జూరి పురుషోత్తం,తమ్మిశెట్టి ప్రసాద్,కరుణాల భద్రాచలం, పాసికంటి శంకర్, కొడిమ్యాల వేణుగోపాల్, దాసరి నాగేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త




: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీలోనే సాధ్య మవుతుందని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ తెలిపారు. ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గంభరాపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి నర్సాగౌడ్ , వివిధ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల కు అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కటకం మృత్యుంజయం, నాయకుడు తదితరులు పాల్గొన్నారు

## సంజీవ్ నాయక్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

మొర్రాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ మనుమడు భూక్యా విశాంత్ ఇటీవలే ప్రమాదవశత్తు మరణించాడు.సంజీవ్ నాయక్,వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు,పార్టీ యూత్ నాయకుడు భూక్యా మధు,సోషల్ మీడియా వారియర్స్ పరిధిపేట వెంకటేష్ లు ఆదివారం పరామర్శించారు.

## నూతన ఆలయ కమిటీ ఎన్నిక.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి నూతన ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి నూతన అధ్యక్షులుగా రోకండ్ల విద్యాసాగర్ రావు,ఉపాధ్యక్షులుగా పెద్ద కుంటయ్య,కాసుగంటి రాజు, తూడి వేణుగోపాలరావు,ప్రధాన కార్యదర్శిగా వంగపల్లి పరశురాములు,సహాయ కార్యదర్శిలుగా వెన్నమనేని శ్రీనివాసరావు,మీసాల కృష్ణ కోశాధికారిగా తాండ్ర భీమ్రావు,ప్రచార కార్యదర్శిగా గోకులకొండ మెహర్ కృష్ణ,సలహాదారులుగా దొంతిని అంజన్ రావు,చెప్యాలా ఆంజనేయులు,గంధం నారాయణ,తుపాకుల సత్యనారాయణ,వేనమనేని రామ్ రావు,పెంట బాలయ్య,కోల దేవయ్య,మారవేణి మల్లేశం,కమిటీ సభ్యులుగా చేని రాజు,కోల హరీష్, కోల శంకర్,నూత్రం సత్యనారాయణ,వయ్యావుల వెంకటేష్,పల్లె శ్రీనివాస్,దరిపెల్లి శ్రీకాంత్,వల్లాల ప్రశాంత్,రూకండ్ల పెద్ద రాజేశ్వర రావు,బొంపెల్లి శ్రీనివాసరావు,కడపత్రి శ్రీనివాసరావు,జిందామ్ లక్ష్మీ నృపతి,ఉత్తూరి శ్రీనివాస్,కోల రాజయ్య, మెరుపాల విజయ్,రాగుల అజయ్ లు నియామకమయ్యారు.అనంతరం నూతన కమిటీని సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్ కమిటీ సభ్యులందరిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పొన్నం సత్యనారాయణ,గొర్రె ఎల్లం, పొన్నం చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు..

## జాన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్... మార్చి 22 ప్రభాతవార్త...

సిపిఐఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ పెద్దింటి జాన్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు లు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో సిపిఐఎం శాఖ కార్యదర్శి గజ్జల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జాన్ రెడ్డి సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ నికార్సైన కమ్యూనిస్టు నాయకుడి గా ఆయన పార్టీకి యనలేని సేవలందించారని బాల్య దశలోనే పట్టిన పార్టీ జెండా చివరి వరకు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, శత్రువుల దాడిలను సైతం ఎదుర్కొని మరణించేవరకు పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు కామ్రేడ్ వంతుగా కృషి చేశాడని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని కోరారు

# సమ సమాజ నిర్మాణంలో శ్రీరామయ్యకృషి మరువలేనిది

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**నేరేడుచర్ల మార్చి22 ప్రభాతవార్త** సమ సమాజ నిర్మాణంలో అరి బండి శ్రీ రామయ్య కృషి మరువలేనిదని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు, ఆదివారం నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో కామ్రేడ్ అరి బండి శ్రీ రామయ్య భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే సిపిఎం పార్టీ లో అంచెలంచెలుగా ఎదుగుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, గ్రామంలోని యువతను ఒక తాటిపై నిలిపి పార్టీని పటిష్ట పరిచి, గ్రామంలో ప్రజలకు అండదండగా ఉంటూ రాజకీయ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న వ్యక్తి అని కొనియాడారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న కామ్రేడ్ అరి బండి శ్రీ రామయ్య జీవితం నేటి కమ్యూనిస్టులకుస్ఫూర్తిదాయకమన్నా రు, శ్రీరామయ్యఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి మాట్లాడుతూ నిజాం రజాకార్లకు వ్యతిరే వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి కామ్రేడ్ అరి బండి శ్రీ రామయ్య అని, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని, ఆయన మరణం ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని ఆయన చిన్ననాటి నుండే కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకుని నాటి నుండి నేటి వరకు ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని వాటన్నిటిని తట్టుకొని ఈ గ్రామం నుండే కాక మిర్యాలగూడ నియోజకవర్గం హుజూర్నగర్ ప్రాంతంలో డివిజన్ నాయకుడిగా సర్పంచ్ గా, ఎంపీటీసీగా మండల పరిషత్ వైస్ ఎంపీపీగా అనేక పదవుల్లో పని చేశారని ఆయన జీవితాంతం ఎన్నో త్యాగాలు చేస్తూ ఈ గ్రామంలో పార్టీ నిలబెట్టడంతో పాటు గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. సౌమ్యుడిగా, మృదుస్వబావిగా గ్రామ పెద్దగా అందరికీ సలహాలు సూచనలు ఇస్తూ ముందుండి నడిచే వారిని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో తనకంటే పెద్ద వయసున్న తనని అన్నా అని సంబోధించేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అరి బండి శ్రీ రామయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్లినప్పుడే తనకు ఘనమైన నివాళులు అని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్రావు జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ కందగట్ల అనంత ప్రకాష్ దనియాకుల శ్రీకాంత్ వర్మ పల్లా వెంకటరెడ్డి నేరేడుచర్ల మండల కార్యదర్శి సిరికొండ శ్రీను హుజూర్నగర్ మండల కార్యదర్శి పోశనబోయిన హుస్సేన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కట్ట మధుబాబు మామిడి నాగ సైదులు అలవాల శ్రీధర్ నందమూరి బాబురావు బొప్పన రాణమ్మ మామిడి జానకి రాములు నీలా రామ్మూర్తి ఎస్కె ఆఫీజ్ ముషం నరసింహా పాతూరి శ్రీనివాసరావు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి దోరేపల్లి వెంకటేశ్వర్లు రమేష్ తదితరులు ఉన్నారు

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

**గరిడేపల్లి, మార్చి 22, ప్రభాతవార్త :**



గరిడేపల్లి మండలం కలమలచెరువు గ్రామానికి చెందిన మామిడి రజిత జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. కల్మలచెరువు గ్రామానికి చెందిన మామిడి రత్నం, ఎల్లమ్మల కూతురు మామిడి రజిత జనగాం లోని జనరల్ హాస్పటల్లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తుంది. వాలీబాల్ పోటీలలో చిన్నతనం నుండి ఎంతో ప్రతిభను చూపిస్తున్న రజిత ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికయ్యారు. గత ఏడాది సెప్టెంబర్ లో హైదరాబాద్ నగరంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపింది. ఈనెల 20 నుంచి 25 వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగనున్న వాలీబాల్ పోటీల్లో రాష్ట్రం తరఫున ఆమె వాలీబాల్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు. జాతీయ స్థాయి వాలీబాల్ సెలక్షన్ కి ఎంపికై గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన రజితను గ్రామ పెద్దలు స్నేహితులు ప్రత్యేకంగా అభినందించారు. రజిత వాలీబాల్ పోటీలలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు.

## బార్ కౌన్సిల్ సభ్యునిగా సాముల రాంరెడ్డి ఘన విజయం

**హుజూర్ నగర్ క్రైమ్, మార్చి 22, ప్రభాతవార్త:**





జనవరి 30 తేదీన జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేసిన హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ దీర్ఘకాలిక మాజీ అధ్యక్షులు సాముల రాంరెడ్డి ఘన విజయం సాధించారు. ఆయన సుమారుగా మూడు దశాబ్దాల పాటు హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగారు. ఆయన ఆ పదవికి రాజీనామా చేసి బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికలలో పోటీ చేశారు. హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ లో 92 మంది న్యాయవాదులు ఓటు హక్కును కలిగి ఉండగా అందులో 71 మంది న్యాయ వాదులు రాంరెడ్డి కి అనుకూలంగా ఓట్లు వేశారు. హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ తో పాటుగా కోదాడ, ఖమ్మం, సూర్యాపేట మిర్యాలగూడ, నల్లగొండ తదితర బార్ అసోసియేషన్లు పూర్తిగా రాంరెడ్డి కి మద్దతు ప్రకటించి ఓట్లు వేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్ లలో రాంరెడ్డి కి అనుకూలంగా ఓటింగ్ జరిగింది . కాగా అతని గెలుపు పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్ల సభ్యులతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల బార్ అసోసియేషన్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రాంరెడ్డి గెలుపుతో హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు కాంప్లెక్స్ ఎదుట బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు .

## న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్ రెడ్డికి అభినందనలు

**నేరేడుచర్ల మార్చి 22 ప్రభాతవార్త** న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రముఖ న్యాయ వాది సాముల రాంరెడ్డి ని స్థానిక న్యాయవాదులు సుంకర ప్రదీప్తి, క్రాంతి కుమార్ లు ఆదివారం కలిసి అభినందనలు తెలిపారు. సాముల రాంరెడ్డి హుజూర్ నగర్ నియోజక వర్గంలోని అమరవరం గ్రామంలో జన్మించారు. హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 20 ఏళ్ల పాటు అధ్యక్షుడిగా పనిచేశారు. 2026 రాష్ట్ర స్థాయి బార్ కౌన్సిల్ ప్రతిష్టాత్మక ఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్యతా ఓట్లతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల న్యాయవాద దంపతులు సుంకర క్రాంతి కుమార్, ప్రదీప్తి లు అభినందనలు తెలిపారు.






## ఈనెల 24 న మెగా వైద్య శిబిరం

**నేరేడుచర్ల మార్చి 22 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికఖికార్యక్రమం లో భాగంగా ఈనెల 24 న మంగళవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని పున్న నాగిని ఆదివారం తెలిపారు, ఈ వైద్య శిబిరంలో శ్వేత స్త్రీ ల ప్రత్యేక వైద్య నిపుణులు , వైష్ణవి చిన్నపిల్లల వైద్య నిపుణులు ప్రత్యూష కంటి వైద్య నిపుణులు నిఖిల్ కీళ్ళు , ఎముకల వైద్య నిపుణులు, యశ్వంత్ దంత వైద్య నిపుణులు, అరుణ్ కుమార్ జనరల్ మెడిసిన్ నిపుణులు పరీక్షలు చేయనున్నారని నేరేడుచర్ల పట్టణ మండల పరిసర ప్రాంత ప్రజలు ఈ వేద శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## వైభవంగా సూర్య అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెర్వు మార్చి 22 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి శ్రీగోదాభూనీలసమేత శ్రీవెంకటేశ్వర స్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆదివారం సంధర్భముగా శ్రీ సూర్య దేవునికి అర్చనలు, అభిషేకములు, ఆరాధనలు, సూర్య నమస్కారములు, గోమాతకు ప్రత్యేకపూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్ళచెర్వు శ్రీ స్వయంభు అర్చకునికి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం

**మేళ్ళచెర్వు మార్చి 22 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హైద్రాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కార వేడుకలలో మేళ్ళచెర్వు శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు కొంకపాక శివ విష్ణు వర్ధన శర్మ దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ, దేవాదాయ శాఖ రాష్ట్ర కమీషనర్ శ్రీ హన్మంతరావు గారి చేతుల మీదుగా ఉగాది ఉ త్తమ అర్చక పురస్కారమును అందుకున్నారు. ఆధ్యాత్మిక రంగములో విష్ణువర్ధన శర్మ అందిస్తున్న విశిష్టసేవలకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి ఉగాది ఉత్తమ పురస్కారం అందుకున్న సందర్భంగా వేద పండితుల, అర్చక సంఘాలు హర్షంవ్యక్తంచేసి శివ విష్ణు వర్ధన శర్మ ను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో అనేక మంది వేద పండితులు, ఆలయాల అర్చకులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత...

**మొగుళ్లపల్లి, మార్చి22 , ప్రభాత వార్త:**

మండలంలోని కొరికిశాల గ్రామానికి చెందిన సుకినే దేవారావు ఇటీవలే తన వ్యవసాయ బావి వద్ద క్రేన్ ప్రమాదంలో మృతి చెందారు. తన తోటి చదువుకున్న మిత్రులు ఆదివారం దేవారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి 22,000/నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ మిత్రులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట లో అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ





**యాదగిరిగుట్ట మార్చి 14 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శనివారం రంజాన్, ఆది వారం రెండు రోజులు వరుస సెలవులు రావడంతో అనూహ్యం గా భక్తుల రద్ది పెరిగింది. దీంతో ఆలయ పరిసరాలు క్యూలైన్లు, గర్భాలయం, శీఘ్రదర్శనం విష్ణు పుష్కరిణి తదితర ఆలయ పరిసరాలన్ని భక్తులతో నిండి పోయాయి . విష్ణు పుష్కరిణి లో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి అమ్మ వార్లకు భక్తులు తలనీలాలు సమర్పించు కుని తమ మొక్కులు తీర్చుకున్నారు . భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఉదయం నుండే భక్తులు స్వామి అమ్మ వార్ల దర్శనానికి క్యూలైన్లలో నిలుచు న్నారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మవార్ల ను దర్శించుకు నేందుకు వచ్చిన భక్తులతో క్యూలైన్ లన్నీ కిటకిటలాడాయి . స్వామి అమ్మవార దర్శనానికి 5 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఈరోజు స్వామి వారిని దాదాపు 35 వేల మంది భక్తులు దర్శించు కున్నట్లు దేవస్థానం అధికారు లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో క్యూలైన్లలోని భక్తులు వృద్ధులు, చిన్నారులు కొద్దిగా ఇబ్బంది పడ్డారు. దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారి లడ్డు పులిహోర ప్రసాదాలను విక్రయించారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కొండ కింద గల పార్కింగ్ పరిసరాలు వాహనాలతో నిండిపోయింది. భక్తుల సంఖ్య పెరగడంతో కొండ కింద గల తులసి కాటేజ్ లో వసతి గదులు దొరకకపోవడంతో భక్తులు చెట్ల కింద కొండపైన గల షెడ్ల కింద సేద తీరారు.

## ఆలయంలో విశేష పూజలు



**యాదగిరిగుట్ట మార్చ్ 22 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామి అమ్మ వార్లకు స్వామి అమ్మవార్లకు పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ఉదయం ఆలయ అర్చకులు పంచామృతాలతో అభిషేకించి పట్టువస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శుబాయమానంగా అలంకారం చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠాన్ని అధిష్టింప చేసి ఆలయ సాంప్రదా యాలతో పూర్తి చేశారు. అలాగే ఆలయంలో స్వామి అమ్మ వాళ్లకు సువర్ణ పుష్పార్చనను నిర్వహిం చారు. అందంగా అలంకరించిన స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను దర్శించు కోవడానికి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరు కున్నారు. అలాగే విష్ణు పుష్కరిణి లో భక్తులు పుణ్యాస్నా లను ఆచరించారు. స్వామి అమ్మ వారం దర్శించు కోవడానికి భక్తులు అధిక సంఖ్యలో ఈ కళ్యాణోత్స వంలో పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు, కాందూరి వెంకటాచా ర్యులు, సురేంద్ర చార్యులు,ఉప ప్రధానార్చకులు శ్రీధరాచార్యులు, ముఖ్య అర్చకులు కిరణ్ కుమార్ ఆచార్యులు,నరేష్ కుమార్ ఆచార్యులు, గట్టు వెంకటా చార్యులు ,ఆలయ అధికారులు సీతారామాచార్యులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి మాత పారాయణం- గిన్నిస్ రికార్డు నమోదు పట్ల

**హర్షం.... రాజాపేట, మార్చి 22 ప్రభాతవా**

రాజపేట పట్టణ కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఆదివారం జరిగిన శ్రీ వాసవి మాత సామూహిక పారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రికార్డ్ స్థాయిలో ఆర్యవైశ్య మహిళలు ఒకే చోట శ్రీ వాసవి మాత పారాయణం చేయడం పట్ల సంతోషంగా ఉందని గిన్నిస్ రికార్డులో నమోదు కావడం తాము కూడా భాగస్వామ్యం కావడంతో ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బుడమ పద్మ, నాళ్ల పద్మ, ఇమ్మడి శ్రీదేవి, నంగునూరి రితిక, నంగునూరు ప్రణవి, బెజుగం స్వప్న, ఇమ్మడి రమ, పెద్ది సంతోషిని, బెజుగం రాజేశ్వరి,ఉప్పల స్వప్న తదితరులున్నారు.

జిల్లా కార్యదర్శిగా నియామక పత్రం అందుకున్న నరేష్ రాజాపేట, మార్చి 22 ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుని గా నియామక పత్రాన్ని ఆదివారం ఇంజ నరేష్ అందుకున్నారు. ఇట్టి నియా మక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమా ర్ గౌడ్ అందజేయగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మందుల సామేల్, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి లున్నారు. ఇంజ నరేష్ తో ప్రామణస్వీకారం చేయించి అభినందించారు.

### యాదాద్రిశుని ఆలయంలో అపచారం వార్తకు స్పందన

## ఆలయంలో అపచారం చేసిన అర్చకులపై చర్యలు తీసుకోవాలి



**యాదగిరిగుట్ట మార్చ్ 22 (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఫిబ్రవరిలో జరిగిన స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలలో అపచారం చేసిన ఆలయ ప్రధాన అర్చకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ ఆదివారం దేవస్థానం ఈవో భవాని శంకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ నెల 12వ తేది రోజు వార్త పత్రిక లో ప్రచురితమైన యాదాద్రిశుని ఆలయంలో అపచారం అన్న శీర్షికపై వచ్చిన వార్తకు స్పందించిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ నాయకులు ఈవో భవాని శంకర్ను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో జరిగే ఉత్సవాలు చాలా పవిత్రమైనవని అందులో ఆలయ ప్రధాన అర్చకులు అపచారం చేస్తే మిగతా వాళ్ల పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు.ఆలయ ప్రధాన అర్చకునికి పురుడు ఉన్న సంగతి తెలిసిన ఆలయ నిత్య కైంకర్యాలలో ఉత్సవాలలో పాల్గొనడం బా ధా కరం అంటూ ఆయన ఈవో కు వివరించినట్టు తెలిపారు. ఈ విషయం పై అధికారులకు తెలిసిన నిమ్మకు నేరెత్తినట్లు ఉండడం తగదని ఏవో కు వివరించినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు మేలుకొని సదరు అర్చకు లపై చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు.ఈ విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వంటి మంత్రుల ను కలిసి మాట్లా డేందుకు అపాయిం ట్మెంట్ తీసుకు న్నట్ట అన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు మరిచిన ప్రభుత్వం

ఆలేరు, మార్చి 22 (ప్రభాతవార్త): 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీని మరిచిపోయిన ప్రభుత్వం ప్రారంభం నుంచే బీసీలను మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. బీసీల అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ హామీలు ఆచరణలో కనిపించడం లేదన్నారు. సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల కేటాయింపు, బీసీలకు 40 శాతం రిజర్వేషన్ వంటి కీలక వాగ్దానాలు కూడా అమలు కాలేదని పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్లు అమలు అయితే విద్య, వైద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు న్యాయం జరిగేదని ఆయన అభిప్రాయపడ్డారు. డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి జాతీయ స్థాయిలో ప్రతిపాదన తీసుకెళ్తామని చెప్పినా, అది అమలులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఆ హామీ నెరవేర్చకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిందని ఆయన విమర్శించారు. మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించకపోవడం అన్యాయమన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం గొల్ల, కురుమ, ముదిరాజ్, నేత కార్మిక వర్గాలకు ప్రత్యేక పథకాలు, బడ్జెట్ కేటాయించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో బీసీలు సుమారు 56 శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన స్థాయిలో ఎమ్మెల్యేలు, మంత్రిపదవులు ఇవ్వలేదని ఆయన తెలిపారు. జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు జరిగిన అన్యాయానికి తగిన సమయంలో ప్రజలు సమాధానం ఇస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్,1వార్డు కౌన్సిలర్ పాకాల మోనిక హరీష్, బీజాని కళ్యాణి మధు, మొరిగాడి వెంకటేష్, ఆడెపు బాలస్వామి,పాశికంటి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, జింకల రామకృష్ణ, గోరె మియా, ఎండీ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.




## హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కర ణ



**రాజాపేట, మార్చి 22 ప్రభాతవార్త**

రాజాపేట పట్టణంలో విశ్వ హిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2 గురువారం రోజున హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర సందర్భంగా ఆదివారం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కోయ మధు, విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు భోగ జ్ఞానేందర్, బజరంగ్ దళ్ మండల సంయోజక్ సట్టు రవీందర్,దాచపల్లి రాజు,సట్టు తిరుమలెష్,మేకల రమేష్, ఎర్రగోకుల జశ్వంత్,గుర్రం నర్సిములు,ఆడెపు గణేష్,మార్క శివ,బీరప్ప,వేణు, సంజీవరెడ్డి,నవీన్,చిన్న,పరుశురాం గ్రామస్థులు పాల్గొన్నారు .

## ఎండిపోయిన పొలాలను సందర్శించిన సిపిఐ బృందం

**రాజాపేట మార్చి 22 ప్రభాతవార్త**



రాజపేట మండ లంలో ఆదివారం సిపిఐ బృందం ఎండి పోయిన పొలాలను పరిశీలించారు . బొందు గుల గ్రామం లో పంట పొలాలు ఎండిపోయిన రైతులతో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడారు. రాజపేట మండలంలో సింగారం రెడ్డి చెరువు ను నీటితో నింపి అన్ని గ్రామాల కాలువల ద్వారా చెరువులు నింపి పంట పొలాలను ఎండిపోయిన రైతులను కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు బొందుగుల గ్రామంలో మర్ల నాగరాజ్ అనే కౌలు రైతు కాలే లక్ష్మి దగ్గర నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వరి పొలం సేద్యం చేశారు. పంట చేతికి వచ్చే సమయానికి బోరు బావి పూర్తిగా ఎండిపోయిందని, నీళ్లు లేక ఎండిపోతున్న పొలాన్ని చూసి కౌలు రైతు నాగరాజు ఆందోళన చెందాడని లింగం చెప్పాడు. ఖర్చుకు వెనుకాడకుండా పంటను కాపాడడానికి ట్రాక్టర్ ట్యాంకర్ తో పొలానికి నీరు పది రోజుల నుండి అందించి కాపాడుకుంటున్నాడన్నారు. ఇప్పటికీ నాలుగు ఎకరాలకు పెట్టుబడికి లక్ష రూపాయలు అప్పు చేశాడని చెప్పారు. ప్రస్తుత నీటి ఎద్దడితో వరి పంటను కాపాడుకోడానికి ట్యాంకరుకు రోజుకు 1500 రూపాయలు ఖర్చు చేస్తున్నాడన్నారు. ఇంకా నెల రోజులు పొలం కు నిరంధించి కాపాడుకోవాలని అన్నాడు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి రైతులు ఎంతోమంది ట్యాంకర్ల ద్వారా పంట పొలాలను కాపాడుకుంటున్నారని ప్రభుత్వం స్పందించి చెరువుల నింపి రైతులను ఆదుకోవాలని ఎండిపోయిన పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూలపోచయ్య బొందుగుల గొల్లూరు రాములు గ్రామ శాఖ కార్యదర్శి రైతులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

**తుంగతుర్తి. మార్చి 22. ప్రభాతవా**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 24 ,25 న జరిగే ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పేర్ల నాగయ్య వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏ ఐ పి కే ఎం ఎస్ రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ఈనాడు భారతదేశంలోని వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కార్మికులకు అంతో ఇంతో ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని దుయ్యబట్టినారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికులు సంవత్సరంలో కనీసం 210 పని దినాలు కల్పించాలని, రోజుకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే, మోడీ ప్రభుత్వం చట్టాన్ని సవరించే పేరు తోటి, ఉపాధి హామీ పథకంలో కేంద్ర వాటాను తగ్గించి రాష్ట్రాలపై అదనపు భారం మోపి, ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఖండించాలని వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఎన్నికల హామీల లో ప్రతి వ్యవసాయ కార్మికునికి నెలకు వెయ్యి రూపాయల చొప్పున 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తామని చెప్పి, ఈనాటికి అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రతి గ్రామంలో సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి వ్యవసాయ కార్మికునికి ప్రభుత్వం ఇస్తాను అన్న 12000 కాకుండా సంవత్సరానికి 24 వేల రూపాయలు



పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసినారు. వ్యవసాయ కార్మికులకు భీమా వర్తింప చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినారు. ఉపాధి హామీ పని ప్రదేశాలలో కార్మికులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. దేశంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించుకొనుట కోసం ఈ నెల 24,25వ తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభలను జరుపుకుంటుందని, ఆ సభలను వ్యవసాయ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మన్న, నాయకులు ఎర్రసాని అంజయ్య, వేర్పుల ప్రశాంత్, వేర్పుల నాగయ్య, దొంతమల్ల నరసయ్య, వెన్నమల భిక్షం, కమటం పున్నయ్య, దొంతమల్ల అలీసమ్మ, వేర్పుల మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# భట్టి బడ్జెట్‌తో మహిళలకు అగ్రతాంబూలం

**జాజిరెడ్డిగూడెం మార్చి 21 (ప్రభాత వార్త):**

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2026-27 మహిళా సాధికారతకు దోహదపడే విధంగా రూపొందించబడిందని బీసీసీ సెల్ ఉమెన్ వైస్ ప్రెసిడెంట్ డా. రేఖ బోయలపల్లి ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలక భాగస్వాములుగా నిలబెట్టే దిశగా ముందడుగు వేసిందని పేర్కొన్నారు.మహిళా శక్తి మిషన్‌కు భారీ కేటాయింపులు చేయడం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక బలం చేకూరుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్ అందించడం ద్వారా మహిళల రోజువారీ జీవన భారం తగ్గుతుందని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.అలాగే ఉద్యోగ మహిళల కోసం డే కేర్ సెంటర్ల ఏర్పాటు, మహిళల భద్రత కోసం ప్రత్యేక నిధులు, విద్యా రంగంలో కేటాయింపులు చేయడం ప్రభుత్వ దూరదృష్టిని ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ, వారి సాధికారతకు దోహదపడే విధంగా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు.

## చివ్వెంల మండల మైనార్టీ అధ్యక్షుడు జాఫర్ మృతి

**.చివ్వెంల, మార్చి 22 (ప్రభాత వార్త):**



చివ్వెంల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మైనార్టీ అధ్యక్షుడు ఎండి జాఫర్ (63) ఆదివారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.జాఫర్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య ఆయన పార్థివ దేహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. జాఫర్ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఎండి జాఫర్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. మండల, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారు. గత అసెంబ్లీ, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేశారు. జిల్లా స్థాయిలోనూ ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉన్నది.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అలీ, మండల అధ్యక్షులు దానవత్ వీరన్న నాయక్, మాజీ జడ్పిటిసి చింతమల్ల రమేష్,వెన్నె మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జూలకంటి జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ జూలకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి నాగేష్, జిల్లా నాయకులు,మండల నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, తదితరులు సంతాపం తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేకి

**:కూరాకుల వెంకటేశ్వర్లు**

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 22:**



కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేకి అని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీసీ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు అన్నారు. హాలియాలో వివిధ బీసీ సామాజిక సంఘ నేతల సమావేశం నిర్వహించారు. బడ్జెట్ కేటాయింపులు బీసీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని 2023 కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ప్రతి సంవత్సరం బడ్జెట్లో బీసీల అభ్యున్నతి కోసం ఏటా 20 వేల కోట్ల రూపాయలను కేటాయిస్తామని బీసీల అభ్యున్నతి కోసం 5 ఏళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేస్తామని గత ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పేర్కొనడం జరిగిందని తెలిపారు. కానీ కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్ సమావేశంలో బీసీల సంక్షేమం కోసం 20000 కోట్ల రూపాయలను కేటాయించకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పిడిగం నాగయ్య, మెరుగు రామలింగయ్య, మున్నూరు కాపు సంఘం నాయకులు నల్లగొండ సుధాకర్, పద్మశాలి సంఘం తాటి సత్యపాల్, ఎస్సీ సామాజిక వర్గ నాయకులు లకుమాల మధుబాబు, యాదవ సామాజిక వర్గం నాయకులు ఆవుల సైదులు, చేగొండి కృష్ణ, బొల్లం సైదులు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సురభి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## జాన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



**నూతనకల్... మార్చి 22 ప్రభాతవార్త...**

సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ పెద్దింటి జాన్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు లు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో సిపిఎం శాఖ కార్యదర్శి గజ్జల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జాన్ రెడ్డి సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ నికార్సైన కమ్యూనిస్టు నాయకుడి గా ఆయన పార్టీకి యనలేని సేవలందించారని బాల్య దశలోనే పట్టిన పార్టీ జెండా చివరి వరకు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, శత్రువుల దాడిలను సైతం ఎదుర్కొని మరణించేవరకు పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు కామ్రేడ్ తోట్ల మాల్సూర్,భిక్షి పుల్లయ్య కందాల మల్లారెడ్డి లకు సహచరునిగా పనిచేస్తూ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం తన వంతుగా కృషి చేశాడని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ సర్పంచి అంజపల్లి నరసమ్మ లక్ష్మయ్య, సిపిఐ ఎం నాయకులు కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు,,

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**తుంగతుర్తి . మార్చ్ 22.ప్రభాతవార్త...**

అభివృద్ధియే తమ ధ్యేయంగా పనిచేస్తున్నామని సర్పంచ్ మోర సంధ్య బిక్షం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కర్విరాల గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా గ్రామానికి వచ్చిన 20 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారి సహకారంతో మున్ముందు గ్రామానికి మరెన్నో నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా మనిఅన్నారుఈ కార్యక్రమంలో వెలుగు మల్లయ్య, తెలుగు సోమయ్య ,వెలుగు లింగయ్య వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలే ఈశ్వర్‌కు మాజీ జడ్పీటీసీ దావుల ఘన నివాళులు

**తుంగతుర్తి (జాజిరెడ్డిగూడెం) మార్చి 22 (ప్రభాత వార్త):**



అర్వపల్లి గ్రామానికి చెందిన ఏలే నర్సయ్య గారి కుమారుడు ఈశ్వర్ ఇటీవల మరణించగా, ఆయన చిత్రపటానికి మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పులిచర్ల ప్రభు యాదవ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేష్, కనుకు నాగరాజు, వట్టే వెంకన్న, తాడూరి యాదగిరి, దావుల సుధాకర్, బింగి సాయి తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

## ఈనెల 24న కొడకండ్ల అంగడి వేలం

కొడకండ్ల, మార్చి 22 ప్రభాతవార్త :



కొడకండ్ల మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతీ గురువారం నిర్వహించే అంగడివేలం ఈనెల 24న జరుపనున్నట్లు సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 31, 2027 వరకు పశువులు, గొర్రెలు, మేకలు, కూరగాయలు, బట్టలు, పండ్లు, మొదలగు వాటి క్రయవిక్రయాల సుంకం వసూలు చేసుకునే హక్కుకోసం బహిరంగ వేలం నిర్వహించబడుతుందని వివరించారు. ఈనెల 24, మంగళవారం రోజు ఉదయం 11గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తారని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఇరవై వేల రూపాయలు డి.డి. లేదా నగదు రూపంలో ఈనెల 23న సాయంత్రం 4గంటల లోపు కార్యాలయంలో చెల్లించి రశీదు పొందాలని, టెండర్ షెడ్యూల్ ధర రూ.1,000/గా నిర్ణయించబడిందని ఆమె తెలిపారు. గతంలో పంచాయతీకి బాకీఉన్న వారు వేలంలో పాల్గొనడానికి వీలుండదని వివరించారు. వేలంపాటలో ఖరారైనవారు పాట మొత్తంతో పాటు అదనంగా 2శాతం ఆదాయపుపన్ను చెల్లించాల్సి ఉంటుందని, నిర్ణయించిన ధరల ప్రకారమే అనగా ఉదాహరణకు ఎద్దు/గేదెకు రూ.320/, మేక/గొర్రెకు రూ.160లు సుంకం వసూలు చేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సందేహాల నివృత్తికి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## బ్రహ్మోత్సవాలకు సర్పంచ్ కోడూరి విరాళం



బచ్చన్నపేట, మార్చి 22 ప్రభాతవార్త :

కొన్నెగ్రామంలోని కోదండ రామస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సర్పంచ్ కోడూరి స్వర్ణలత శివకుమార్ రూ.20వేల విరాళం అందించారు. బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో గత 15సంవత్సరాలుగా గ్రామంలో శ్రీ కోదండరామస్వామి ఆలయానికి రంగులు వేయించేందుకు గాను గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ కమిటీతో మాట్లాడి రూ.70వేలు ఇప్పించి గ్రామ సర్పంచ్‌గా తనవంతుగా అదనంగా రూ.20వేలు విరాళంగా ఇచ్చి దేవాలయాలపై వారికి ఉన్న తన ఉదార స్వభావాన్ని చాటుకున్నాడు. పురోహితులు మినలాపురం హనుమంతరావు కూడా తనవంతుగా 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారన్నారు. అదేవిధంగా ఉప సర్పంచ్ చల్లకమలాకర్ రూ.10వేలు తనవంతుగా అందించారు. కార్యక్రమంలో తాటికొండ రామాంజనేయులు, మాజీ ఎంపిటిసి మల్లసిద్ధి రాములు, వేము ల లక్ష్మణ్ గౌడ్ , అంబాల ప్రభాకర్‌గౌడ్, కలకుంట్ల స్వామి, వేముల సం పత్, పాతకోటి సత్తయ్య, కూచన బాలకృష్ణ, ఆలయ పూజారి సిద్ధార్థశర్మ పాల్గొన్నారు.

## వట్టిపల్లిలో ఘనంగా జల దినోత్సవం

మర్రిగూడ, మార్చి22, ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా వట్టిపల్లి గ్రామంలో జల దినోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకోసం నీటిని పొదుపుగా వాడాలని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామస్తులకు నీటి పొదుపుపై అవగాహన కల్పించారు

## యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి:




ఆలేరు, మార్చి 22 (ప్రభాతవార్త):

యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఆలేరు పట్టణంలో మేరా యువభారత్ నల్గొండ వారి సహకారంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మంచినీటి పొదుపు దినోత్సవం సందర్భంగా, స్వాతంత్ర అమరవీరుల స్మారక దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. యువజన సంఘాలకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వాతంత్ర సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని యువత సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మేరా యువభారత్ ప్రతినిధులు మాట్లాడుతూ, యువత సామాజిక సేవలో ముందుండాలని, తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, యువజన సంఘల అధ్యక్షులు తాళ్లపల్లి మహేష్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, బజరంగ్ యూత్ అధ్యక్షులు సాయి, రంజిత్, తిలక్, దిరాజ్, భాను, శివాజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనం గా ఎస్ వై ఎం ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



...ఆలేరు మార్చి 22, ప్రభాతవార్త :

సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ (సైనిక గ్రూప్) స్థాపించి ఐదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం, జిల్లా కమిటీ సభ్యులు కలిసి సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆలేరు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ స్థాపకులు, చైర్మన్ డాక్టర్ అరిగే లోకేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులను ఉద్దేశించి సంస్థ సేవలను వివరించారు. వాట్సాప్ మాధ్యమం ద్వారా స్టేట్, సెంట్రల్ పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కవాతు శిక్షణ, పుస్తకాలు, ఆన్‌లైన్ తరగతులు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 175 మందికి పైగా అభ్యర్థులు ఆర్మీ, పారామిలిటరీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాల్లో ఎంపిక కావడానికి సంస్థ సహకరించిందని చెప్పారు. భవిష్యత్తులో కూడా నిరుపేద కుటుంబాల నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు మరింత చేరువయ్యేలా సేవలను విస్తరిస్తామని తెలిపారు. త్వరలోనే ఎస్ వై ఎం ఎస్ యాప్ ను ప్రారంభించి, అభ్యర్థులు ఎక్కడ నుంచైనా సులభంగా చదువుకునే విధంగా సదుపాయం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి ప్రసాద్ ముదిరాజ్, జాయింట్ సెక్రటరీ నితీష్, రాష్ట్ర కమిటీ సభ్యులు రామకృష్ణ ముదిరాజ్, వీరన్న, మహేష్ మరియు వివిధ జిల్లాల కమిటీ సభ్యులు విక్రమ్ ఆదిత్య, ప్రవీణ్ నాయక్, నర్సింగ్, జ్యోతి, సంతోషిణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పూజారిగా కుళ్ళ మల్లయ్య ఎన్నిక

ఆలేరు, మార్చి 22 (ప్రభాతవార్త):



ఆలేరు మండలం బహదూర్‌పేట గ్రామంలోని బీరప్ప గుడికి నూతన పూజారిగా కుళ్ళ మల్లయ్యను ఆదివారం కుళ్ళ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం స్థానిక బీరప్ప గుడి ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ పూజారి కుళ్ళ సిద్దులను సంఘ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఆయన సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా మార్గదర్శకత్వం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు కుళ్ళ శేఖర్‌తో పాటు కుళ్ళ రోషయ్య, సాయిలు, బుచ్చయ్య, సత్తయ్య, రాంనర్సయ్య, నర్సింహులు, జహంగీర్, భాస్కర్, సంపత్, శ్రీశైలం, శ్రీధర్, యుగేందర్, మహేష్, ప్రవీణ్, ధీరజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం నూతన కార్యవర్గంఎన్నిక



మోటకొండూర్, మార్చి 22, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో కురుమ సంఘం భవనంలోఆదివారం కురుమ సంఘం నూతన కార్యవ్నర్గ ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. కురుమ సంఘం అధ్యక్షులు: రేగు చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా: భూమండ్ల పరుశురాం, దయ్యాల పాండు, ప్రధాన కార్యదర్శులుగా: బాల్ద నరసింహ, బుగ్గ భాస్కర్, కార్యవర్గ సభ్యులు: ఎగ్గిడి రాజు, వస్పరి శ్రీకాంత్, రేగు అయిలయ్య, మల్గా రమేష్, బుగ్గ రమేష్, బాల్ద రాజు, భూమండ్ల మురళి, చీరాల మల్లేష్, కమిటీ సభ్యులు భూమండ్ల సుధీర్, బాల్ద వెంకటయ్య, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కురుమ సంఘం అధ్యక్షులు రేపు చంద్రయ్య మాట్లాడుతూ కురుమల ఐక్యతగా ఉండాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న కురువ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ముందు ముందు కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులను కురుమ సంగంసభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూమండ్ల శ్రీను, మాజీ కురుమ సంఘం అధ్యక్షులు సిద్ధులు, భూమండ్ల బీరయ్య, బాల్ద వెంకటేశం, బుగ్గ సిద్ధులు, రేగు యాదయ్య, చిర్ర రవీందర్, బుగ్గ శ్రీను, బచ్చ శ్రీశైలం, భూమండ్ల మహేష్, మోటే మల్లేష్, కురుమ సంఘం సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శంగా నిలిచిన లోక కుటుంబ సభ్యుల బలగం.



. రాజాపేట మార్చి 22 ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన లోక కుటుంబం అందరికీ ఆదర్శంగా నిలుస్తూ బాహుబలి కుటుంబం గా మారింది. వెంకటయ్య అనసూయ పుణ్య దంపతులకు మొత్తం ఏడుగురు సంతానం ఐదుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు, కొడుకులు కోడండ్లు, లోక కృష్ణమూర్తి రాజ్యలక్ష్మి , నరసింహులు పద్మ, రాములు సుభద్ర, మల్లేశం మీనా రాణి ,విట్టల్ ఉపేంద్ర, కూతుర్లు అల్లుళ్లు, కర్నాటి నరసయ్య లక్ష్మి, పుట్ట నరసింహులు పద్మ, వీరందరికీ కలిగిన సంతానం తో కొడుకులు కోడండ్లు అల్లుళ్ళు బిడ్డలు మనమండ్లు మనుమరాలు అందరు కలిస్తే 60 మందికి పైగే ఉంటారు వీరందరూ సమిష్టిగా తెలుగు నూతన పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగ పర్వదినాన్ని పునస్కరించుకొని అందరూ సమిష్టిగా కలిసి వనభోజనాలకు వెళ్లారు అక్కడనే వంట వార్పు చేసి అందరు కలిసి వనభోజనాలు చేశారు, వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ చిన్న పెద్ద తారతమ్యం లేకుండా పిల్లలతో అందరూ సరదాగా ఆటపాటలతో రోజంతా ఆనందంగా గడిపారు , వీరి ఐకమత్యాన్ని చూసిన గ్రామస్తులు పలువురు ప్రజాప్రతినిధులు లోక కుటుంబ సభ్యుల బలగం ని అభినందించారు,

### సీతారామ ప్రాజెక్టుపై ఆందోళనకు శ్రీకారం

### మాజీ ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పరాభవ నామ సంవత్సరం సందర్భంగా బడ్జెట్ రూపొందించడంలో ప్రజలకు పరాభవమే మిగిలిందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ తిరోగమ దిశలో ఉందని, అన్ని రంగాలను కూడా పూర్తిగా విస్మరించి, మోసాలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టుకు పది వేల కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్‌లో ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ. 300 కోట్లు కావాల్సి ఉండగా రూ. 30 కోట్లే కేటాయించిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఆరు హామీలకు చట్టబద్దత కల్పిస్తామని చెప్పి, ఆ ఫైల్‌నే గల్లంతు చేశారని ఆరోపించారు. ఫించన్ రెండు నుండి నాలుగు వేలకు పెంచుతామని చెప్పి బడ్జెట్‌లో కేటాయించలేదని, గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రకృతి వనాలను అందంగా తీర్చిదిద్దగా వాటిని పట్టించుకోవడం లేదని గత ప్రభుత్వం పంచాయితీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం ట్రాక్టర్లు కొనుగోలు చేయగా వాటి ఇన్సూరెన్స్ కూడా చెల్లించే పరిస్థితిలో లేదని ధ్వజమెత్తారు.

## వెంకట్ రెడ్డి మృతి పట్ల నివాళులర్పించిన నాయకులు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 22



చెరువుగట్టు ఆవాస గ్రామం గుమ్మళ్ళ బాయిలో ఆదివారం గ్రామ పెద్దలు, ప్రజలు కలిసి దుఃఖభరిత వాతావరణంలో పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ పెద్దిరెడ్డి నారాయణ రెడ్డి, యంఆర్ఓ యాదగిరి రెడ్డి, శంకర్ రెడ్డి తండ్రి అయిన పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి స్మారకార్థం ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, శేరుబాయి గూడెం మాజీ సర్పంచ్ సత్తి రెడ్డి, ఉపసర్పంచ్ అమనగంటి జెలేందర్ రెడ్డి, వార్డు సభ్యులు ఖమ్మంపాటి వెంకటయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు గాదరి రాంబాబు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై రైతుల హర్షం

గరిడేపల్లి, మార్చి 22, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కార్యక్రమానికి నిధులు విడుదల చేయడం పట్ల మండలంలోని కల్మలచెరువు గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. కల్మలచెరువు గ్రామంలో రైతు భరోసా కార్యక్రమం సందర్భంగా రైతు వేదికలో ఆదివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక రైతులు పాల్గొన్నారు. రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంపై రైతాంగం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఏఈఓ శారద, మండల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ కందుకూరి కృష్ణారెడ్డి, రైతులు నట్టే జయ రామ కృష్ణ, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి రెడ్డి, అనిల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నరసింహారావు, వెంకటరెడ్డి, కనకా రెడ్డి, ఆది రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మదర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వీరేశంను సన్మానించిన నాయకులు

రామన్నపేట, మార్చి 22 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రభుత్వ విప్ గా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఎన్నికైన సందర్భంగా ఆదివారం మండలంలోని శోభనాద్రిపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఏటెల్లి పరమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వీరేశంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, ముక్కామల నరసింహ యాదవ్, రమేష్, సైదులు, శ్రీశైలం, జహంగీర్, తాడూరి సైదులు, కన్నె బోయిన సైదులు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కారు ప్రయాణం...కారాదు ప్రమాదం

### వేసవి ఎండల్లో అప్రమత్తతే రక్షణ

### చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారి



**చిట్యాల రూరల్, మార్చి 22, ప్రభాతవార్త :** ఎండ మండిపోతున్న వేళ.. రోడ్లపై వేడి తరంగాలు కళ్లకు కనబడుతున్న వేళ.. కారు ప్రయాణం సౌకర్యంగా అనిపించినా, అప్రమత్తత లేకపోతే అదే ప్రయాణం ప్రమాదంగా మారే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇతర సీజన్లతో పోలిస్తే వేసవిలో కార్ల వినియోగం పెరుగుతుండగా, వాహనాల నిర్వహణలో చిన్నపాటి నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కారు బాగానే ఉంది అనే నమ్మకంతోనే చాలా మంది రోడ్డు ఎక్కుతున్నారు. కానీ ఎండ తీవ్రత కారణంగా ఇంజిన్ వేడెక్కడం, టైర్లు పేలడం, బ్యాటరీ డౌన్ అవడం వంటి సమస్యలు ఒక్కసారిగా ఎదురవుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అందుకే వేసవిలో కారుతో ప్రయాణించే ప్రతి ఒక్కరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు.

### వేసవిలో కారు వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే...

- కారును ఎండలో కాకుండా వీలైనంతవరకు నీడలోనే పార్క్ చేయాలి. నీడ లభించకపోతే కారు కవర్ వాడడం మంచిది. దీంతో ఇంజిన్, లోపలి భాగాలు అధిక వేడికి గురికావు.
- ఇంజిన్ ఓవర్ హీట్ అవ్వడం వల్ల మధ్యలోనే కారు ఆగిపోవడం సాధారణ సమస్యగా మారుతుంది.
- గ్యాస్ తగ్గిపోవడం లేదా ఫిల్టర్లు మురికిగా ఉండటం వల్ల ఏసీ పనితీరు తగ్గిపోవడం లేదా వేడి గాలి రావడం జరుగుతుంది.
- బ్రేక్ ఆయిల్ వేడెక్కి బ్రేక్ పనితీరు తగ్గే అవకాశం ఉంది. ఇది ప్రమాదాలకు దారితీస్తుంది.
- ఎండలో రోడ్లపై రాపిడి కారణంగా టైర్లు వేడెక్కి గాలి ఒత్తిడి పెరుగుతుంది. దీంతో టైర్లు పేలే ప్రమాదం ఉంటుంది. కనీసం 15 రోజులకోసారి టైర్ల గాలి తనిఖీ చేయాలి. అరిగిన టైర్లను వెంటనే మార్చాలి.



- కారు బాగానే ఉన్నట్లు కనిపించినా దూర ప్రయాణాలకు ముందు మెకానిక్‌తో పూర్తిగా తనిఖీ చేయించుకోవడం మంచిది. ఇది ప్రమాదాలను ముందుగానే నివారిస్తుంది.
- కారులో ఎమర్జెన్సీ కిట్ తప్పనిసరిగా ఉంచుకోవాలి. ఇందులో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఫస్ట్ ఎయిడ్ కిట్ వంటి అవసరమైన వస్తువులు ఉండాలి.
- బ్యాటరీ, రేడియేటర్ వంటి ముఖ్య భాగాలను తరచూ తనిఖీ చేయాలి. రేడియేటర్‌లో నీటి స్థాయి తగ్గకుండా చూసుకోవాలి. కూలెంట్ లెవెల్‌ను నిరంతరం పరిశీలించాలి.
- వేసవి ప్రారంభానికి ముందే ఏసీ సర్వీసింగ్ చేయించుకోవాలి. లోపాలు ఉన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేయించాలి. అవసరమైన భాగాలను ఆలస్యం చేయకుండా మార్చాలి.
- ఇంజిన్ పనితీరును తరచూ గమనించాలి. చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలి. ఇంజిన్ ఆయిల్‌ను నిర్ణీత సమయానికి మార్చడం తప్పనిసరి. ఇది ఇంజిన్ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది.
- ప్రయాణ సమయంలో కారు నుంచి అసాధారణ శబ్దాలు వినిపించినా, ఇంజిన్, టైర్లు, బ్యాటరీపై అనుమానం వచ్చినా వెంటనే వాహనాన్ని ఆపి నిపుణులైన మెకానిక్‌ను సంప్రదించాలి.

### చిన్న లోపమే పెద్ద ప్రమాదం.. అప్రమత్తంగా ఉండాలి

**బొల్లూరి రాకేష్, మెకానిక్, చిట్యాల**



వేసవి ఎండల ప్రభావంతో కార్లలో సాంకేతిక లోపాలు పెరిగే అవకాశ ముందని, చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీస్తుంది. ముఖ్యంగా ఇంజిన్ వేడెక్కడం, టైర్లు పేలడం వంటి సమస్యలు అధికంగా ఉండే అవకాశ ముందని, ముందస్తు తనిఖీలు చేయించు కుంటే ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

# ముక్క లేకుండా...ముద్ద దిగేదెట్లా

### సామాన్యుడికి అందని చికెన్ ధరలు

### అమ్మకాలు తగ్గినా తగ్గని ధరలు

### రానున్న రోజుల్లో మరింత పెరుగుదల సూచనలు



**చిట్యాల రూరల్, మార్చి 22, ప్రభాతవార్త :** అంటే చాలామందికి మాంసాహారం.. కంచంలో ముక్క ఉంటేనే ముద్ద దిగుతుంది. అలాంటి చికెన్ ఇప్పుడు సామాన్యుడి అందుబాటుకు దూరమవుతోంది. గత కొన్ని రోజులుగా ధరలు పెరుగుతుండటంతో కొనుగోలు చేయాలా వద్దా అన్న ఆలోచనలో పడుతున్నారు వినియోగదారులు. ఒకప్పుడు కిలో కొనే వారు ఇప్పుడు అర కిలోతో సరిపెట్టుకుంటున్నారు. కొందరు పూర్తిగా మానేస్తున్నారు. పల్లెల నుంచి పట్టణాల వరకు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. కుటుంబ సభ్యులు ఎక్కువగా ఉన్నవారికి చికెన్ కొనడం భారంగా మారింది. ఆదివారం ప్రత్యేకంగా మాంసాహారం చేసుకునే అలవాటు కూడా తగ్గిపోతున్నట్లు తెలుస్తోంది.

### కిలో చికెన్ రూ. 320 350..

ప్రస్తుతం బ్రాయిలర్ చికెన్ కిలో ధర రూ.320 నుంచి రూ.350 వరకు విక్రయిస్తున్నారు. కొన్ని చోట్ల డిమాండ్ ఆధారంగా మరింత అధిక ధరలు కూడా పలుకుతున్నాయి. ఇప్పుడే ఈ స్థాయిలో ధరలు ఉండగా, వేసవి తీవ్రత పెరిగే కొద్దీ మరింత పెరిగే అవకాశముందని వ్యాపారులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు కూడా సరఫరా అవుతుండటంతో స్థానికంగా కొరత ఏర్పడి ధరలు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు.

### ధర పెరుగుదలకు కారణాలు..

తల్లి కోళ్ళు చనిపోవడం వల్ల పిల్లల ఉత్పత్తి తగ్గింది. వేసవిలో కోళ్ళ ఎదుగుదల మందగించడం కూడా సరఫరాపై ప్రభావం చూపుతోంది. దాణా ధరలు పెరగడం, కోడి పిల్లల రేట్లు అధికమవడం వల్ల రైతుల ఖర్చులు పెరిగాయి. దీంతో మార్కెట్ ధరలపై నేరుగా ప్రభావం పడుతోంది. గతంలో బ్రాయిలర్ కోళ్ళు పెంచిన రైతులు నష్టపోవడంతో చాలా మంది ఈ రంగం నుంచి దూరమయ్యారు. దీంతో ఉత్పత్తి తగ్గి, డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక ధరలు పెరుగుతున్నాయి.

### అమ్మకాలు తగ్గినా.. ధరలు తగ్గే పరిస్థితి లేదు

**బింగి ప్రవీణ్, చికెన్ షాప్ యజమాని, గుండ్రాంపల్లి**



చికెన్ ధరలు పెరగడంతో అమ్మకాలు తగ్గినట్లు చికెన్ షాప యజమానులు చెబుతున్నారు. గతంలో కిలోల కొద్దీ తీసుకునే కస్టమర్లు ఇప్పుడు అర కిలోతో సరిపెట్టుకుంటున్నారు. కొందరు ధరలు చూసి కొనకుండా వెళ్లిపోతున్నారు అని తెలిపారు. హోల్సేల్ మార్కెట్‌లోనే రేట్లు పెరగడంతో రిటైల్‌లో కూడా ధరలు పెంచక తప్పడం లేదని, సరఫరా తగ్గిపోవడంతో రానున్న రోజుల్లో ధరలు ఇంకా పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.

# ఆధునీకరణకు నోచుకుని ఆరోగ్య కేంద్రాలు

**హైవేలపైననే కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు . జిల్లాలో వైద్య వ్యవస్థ దయనీయ స్థితి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్‌సీలు) యాదాద్రి భువనగిరి జిల్లాలో తమ అసలు ఉద్దేశాన్ని కోల్పోతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రణాళికా లోపాలు, సిబ్బంది కొరత, ఆధునీకరణలో నిర్లక్ష్యం కారణంగా ఈ కేంద్రాలు పల్లె ప్రజలకు అందని ద్రాక్షగా మారుతున్నాయని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలోని అనేక సీహెచ్‌సీలు ప్రధాన రహదారులు, జాతీయ రహదారుల సమీపంలోనే ఏర్పాటు కావడం వల్ల దూర గ్రామాల ప్రజలు వైద్య సేవలు పొందేందుకు భారీ కష్టాలు పడుతున్నారు. ముఖ్యంగా గుండాల, మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూరు మండలాల ప్రజలు మెరుగైన వైద్యం కోసం 45 నుంచి 50 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో రవాణా సౌకర్యం లేక రోగులను సమయానికి ఆసుపత్రులకు తరలించలేక ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి.జిల్లాలో ప్రస్తుతం మూడు మాత్రమే కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు పనిచేస్తుండటంతో ప్రజలకు అవసరమైన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జనాభాకు అనుగుణంగా సీహెచ్‌సీల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ఇదిలా ఉండగా సీహెచ్‌సీలలో వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది తీవ్ర కొరత నెలకొంది. పలు కేంద్రాల్లో ఆరకొర సిబ్బందితోనే సేవలు కొనసాగుతుండగా, స్పెషలిస్ట్ డాక్టర్లు లేకపోవడం వల్ల పూర్తి స్థాయి చికిత్స అందడం లేదు. 24 గంటల అత్యవసర సేవలు అందించాల్సిన కేంద్రాలు కూడా పరిమిత సేవలకే కుదించబడ్డాయి. గుండాల మండల కేంద్రంలో గతంలో అందుబాటులో ఉన్న 24 గంటల వైద్య సేవలు నిలిపివేయడం స్థానికులకు మరింత ఇబ్బందులు కలిగిస్తోంది. అత్యవసర చికిత్స కోసం 100 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.మౌలిక సదుపాయాల పరంగా కూడా పరిస్థితి దారుణంగా ఉంది. పలు కేంద్రాల్లో అవసరమైన పరికరాలు లేకపోవడం, ఉన్నవి పనిచేయకపోవడం గమనార్హం. ల్యాబ్ పరీక్షలు పూర్తి స్థాయిలో జరగకపోవడం, ప్రసూతి సేవలు సక్రమంగా లేకపోవడంతో గర్భిణీలు పట్టణ ఆసుపత్రులపై ఆధారపడాల్సి వస్తోంది. పాడైపోయిన భవనాలకు మరమ్మతులు చేపట్టకపోవడం ఆరోగ్య శాఖ నిరక్ష్యాన్ని బయటపెడుతోంది.అంబులెన్స్ సేవలు కూడా సమర్థంగా లేకపోవడంతో గ్రామాల నుంచి రోగులను తరలించడంలో ఆలస్యం జరుగుతోంది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కోల్పోయిన ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల వైపు మొగ్గుచూపుతున్నారు. దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా భారాన్ని మోయాల్సి వస్తోంది.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, జనాభా మరియు భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా సీహెచ్‌సీలను ఏర్పాటు చేయడం వల్ల అసలు లక్ష్యం దెబ్బతిన్నది. గ్రామీణ ప్రజలకు చేరువలోనే సేవలు అందేలా కేంద్రాలను పునర్వ్యవస్థీకరించడంతో పాటు ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, ఆధునిక పరికరాలు అందించడం, అత్యవసర సేవలను బలోపేతం చేయడం అత్యవసరమని సూచిస్తున్నారు.

**ఆధునీకరణ జరిగితే అందే ప్రయోజనాలు ఇవే.**

.మోత్కూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేసి 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తే నాలుగు మండలాల ప్రజలకు పెద్ద ఉపశమనం లభించే అవకాశం ఉంది. గుండాల, మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూరు ప్రాంతాల ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి.ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తే జనరల్ ఫిజీషియన్‌తో పాటు సర్జన్, గైనకాలజిస్ట్, అనస్తీషియా, పీడియాట్రిక్, డెంటల్ నిపుణులు అందుబాటులో ఉంటారు. కంటి శస్త్రచికిత్సలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, ప్రసూతి సేవలు స్థానికంగానే నిర్వహించే అవకాశం ఉంటుంది. న్యూ బోర్న్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్‌ఐసీయూ) ఏర్పాటుతో శిశువులకు మెరుగైన చికిత్స అందుతుంది.అలాగే రక్త పరీక్షలు, షుగర్, థైరాయిడ్, ఎయిడ్స్ తదితర ల్యాబ్ సేవలు అందుబాటులోకి వస్తాయి. వైద్య సిబ్బంది పెరగడంతో పాటు 24 గంటల అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంటాయి.గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఆరోగ్య సేవలు దూరమవుతున్న ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజారోగ్య వ్యవస్థ మరింత సంక్షోభంలోకి జారే ప్రమాదం ఉందని స్పష్టమవుతోందు

# ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ

**రేషన్ షాపులకు చేరుతున్న రేషన్ బియ్యం**

**ఏప్రిల్ ఒకటి నుంచి ప్రారంభం**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఏప్రిల్ నెలలోనే ఒకేసారి పంపిణీ చేయనుంది.రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ 1 నుంచి 30 వరకు ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగనుంది. మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి అందించడం ద్వారా ఎండల్లో పదేపదే రేషన్ దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజలకు సౌలభ్యం కల్పించడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.జిల్లాల వారీగా లబ్ధిదారుల సంఖ్య భారీగా ఉంది. నల్లగొండ జిల్లాలో 5,58,650 మంది, సూర్యాపేట జిల్లాలో 3,55,057 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,47,757 మంది ఈ పంపిణీ ద్వారా లబ్ధి పొందనున్నారు.ప్రతి రేషన్ కార్డు ఆధారంగా సాధారణంగా అందే పరిమాణానికి అనుగుణంగా మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి ఇవ్వనున్నారు. పంపిణీ సమయంలో బయోమెట్రిక్ ధృవీకరణ తప్పనిసరి చేయగా, ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే ప్రత్యామ్నాయ విధానాలు కూడా సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు.రేషన్ దుకాణాల వద్ద గందరగోళం లేకుండా రోజువారీ షెడ్యూల్ ప్రకారం పంపిణీ చేపట్టాలని ఆదేశాలు జారీ అయ్యాయి. వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఇప్పటికే బియ్యం నిల్వలు గోదాములకు చేరుకుంటుండగా, సరఫరా వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. ఎక్కడైనా అక్రమాలు, తక్కువ బరువు వంటి ఫిర్యాదులు వచ్చినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.వేసవి కాలంలో ఈ నిర్ణయం ప్రజలకు గణనీయమైన ఊరట కలిగించనుండగా, రేషన్ సరఫరా వ్యవస్థపై భారం తగ్గే అవకాశం కూడా ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.భువనగిరి రూరల్ ఫోటో 04, 05 దేశ రక్షణకు యువత సిద్ధంగా ఉండాలి రాష్ట్ర గవర్నర్



శివ ప్రతాప్ శుక్లాజి భువనగిరి రూరల్ మార్చి 22 ప్రభాతవార్త భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి సంసద్ క్రీడోత్సవాలలో భాగంగా బిజెపి రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ ఆధ్వర్యంలో పార్లమెంటు పరిధిలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, కోకో క్రీడల ముగింపు కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్లాజి హాజరై మాట్లాడుతూ రాబోయే కాలంలో దేశ రక్షణకు యువత కీలకంగా వ్యవహరించాలని, దేశ ప్రయోజనాలే బిజెపి లక్ష్యం అని అన్నారు. అందులో భాగంగానే గ్రామీణ యువకులను వెలికి తీసి క్రీడలలో ప్రోత్సహిస్తున్నామని, యువత డ్రగ్స్ కు బానిసై జీవిత ఆ..

## దేశ రక్షణకు యువత సిద్ధంగా ఉండాలి

భువనగిరి రూరల్ మార్చి 22 ప్రభాతవార్త




భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి సంసద్ క్రీడోత్సవాలలో భాగంగా బిజెపి రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ ఆధ్వర్యంలో పార్లమెంటు పరిధిలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, కోకో క్రీడల ముగింపు కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్లాజి హాజరై మాట్లాడుతూ రాబోయే కాలంలో దేశ రక్షణకు యువత కీలకంగా వ్యవహరించాలని, దేశ ప్రయోజనాలే బిజెపి లక్ష్యం అని అన్నారు. అందులో భాగంగానే గ్రామీణ యువకులను వెలికి తీసి క్రీడలలో ప్రోత్సహిస్తున్నామని, యువత డ్రగ్స్ కు బానిసై జీవిత ఆశయాలను పాడు చేసుకోవద్దని సూచించారు. క్రీడలతో పాటు, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా క్రీడలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధాన ఉత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బి ఎల్ వర్మ,రాహుల్ సిప్లిగంజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్,మాజీ పార్లమెంటు సభ్యుడు బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గొంగిడి మనోహర్ రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, క్రీడా మహోత్సవాల జాయింట్ కన్వీనర్ పడమటి జగన్మోహన్ రెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు రత్నపురం బలరాం, చీరిక సురేష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

ప్రభుత్వ పథకాలను గడపగడపకు వివరించాలి

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

భువనగిరి రూరల్ మార్చి 22 ప్రభాతవార్త



:కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే నిజమైన నాయకులని కష్టపడి క్రమశిక్షణతో పనిచేసిన కార్యకర్తలకు అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. భువనగిరి పట్టణ పరిధిలోని వివేరా హోటల్ లో ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారమహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి నూతన అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ , మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి లు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని సూచించారు. మేమంతా ఒకప్పుడు కార్యకర్తల మేనని కష్టపడి పార్టీ కోసం పనిచేసే ఈ స్థాయికి ఎదిగామని అన్నారు. డిసిసి నూతన కార్యవర్గ సభ్యులు బాధ్యతతో వ్యవహరిస్తూ ,కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఈ సందర్భంగా డిసిసి నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, కాంగ్రెస్ మాజీ డిసిసి చైర్మన్, జిల్లా, మండల మహిళా అధ్యక్షులు,మున్సిపల్ చైర్మన్ లు, మార్కెట్ చైర్మన్ లు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.